


# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 263 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 30 జనవరి 2026 | వెల : 4/-


### దేశంలోని అత్యంత ప్రమాదకరస్థితిలోని మూడు డ్యామ్‌లలో

# మేడిగడ్డ

**డ్యామ్‌ల భద్రతపై పార్లమెంటులో టీడీపీ ఎంపీల ప్రశ్న**

**అత్యంత ప్రమాదకరస్థితిలో మేడిగడ్డ, లోయర్ ఖజురి, బొకారో డ్యామ్‌లు**

**వెల్లడించిన కేంద్ర జల్‌శక్తి శాఖ**



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలోని మేడిగడ్డ డ్యామ్ అత్యంత ప్రమాదకరస్థితిలో ఉందని కేంద్ర జల్‌శక్తి శాఖ వెల్లడించింది. డ్యామ్‌ల భద్రతపై టీడీపీ ఎంపీలు లక్ష్మీనారాయణ, శబరి పార్లమెంటులో అడిగిన ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. ఈ క్రమంలో మేడిగడ్డతో పాటు దేశంలోని వివిధ ప్రాజెక్టులపై కీలక సమాధానం ఇచ్చింది. దేశంలో - మిగతా3లో



### ఈయూ ఒప్పదంతో లక్ష్యాలు సాకారం

- కొత్తగా తెరుచుకుంటున్న అంతర్జాతీయ మార్కెట్లను అందిపుచ్చుకోవాలని దేశీయ తయారీదారులకు పిలుపు
- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేసిన ప్రసంగంపై ప్రధాని హర్షం
- అది కేవలం అధికారిక ప్రసంగం మాత్రమే కాదు
- 140 కోట్ల భారతీయుల నమ్మకానికి, సామర్థ్యానికి ముఖ్యంగా యువత ఆకాంక్షలకు అద్దం పడుతోంది
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

### బోగస్ కార్డుల

# ఏరివేత?

- రేషన్‌కార్డుదారులకు షాకింగ్ న్యూస్!
- బోగస్‌కార్డుల ఏరివేతకు సన్నాహాలు చేస్తున్న పౌరసరఫరాలశాఖ
- రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా అధికారుల చర్యలు
- అనర్హులు రేషన్ తీసుకుంటున్నట్లుగా గుర్తించిన అధికారులు
- ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న వారిలో అధికశాతం మంది తెల్ల రేషన్ కార్డును కలిగి ఉన్నట్లు తెలుస్తోంది
- ఉమ్మడి కరీంనగర్ జిల్లావ్యాప్తంగా దాదాపు 50 వేలకుపైగా బోగస్ కార్డులున్నట్లు అధికారులు ప్రాథమికంగా గుర్తించినట్లుగా సమాచారం.



హైదరాబాద్

ప్రభుత్వం ఏటా వేల కోట్లు ఖర్చుచేసి పేదలకు చౌకధరలకు అందిస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఉండేందుకు తెలంగాణ పౌరసరఫరాలశాఖ బోగస్ రేషన్ కార్డుల ఏరివేత ప్రక్రియకు సిద్ధమవుతోంది. ఇప్పటికే కొన్ని పలు జిల్లాల్లో ఈ ఏరివేత ప్రక్రియ మొదలుపెట్టగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనూ చేపట్టనున్నారు. అనర్హులైన వారు ప్రతినెలా రేషన్ బియ్యాన్ని తీసుకుంటున్నట్లుగా అధికారులు గుర్తించారు. దీంతో వారి జాబితాలను తయారు చేస్తున్నారు. అలాంటి వారిని గుర్తించి పౌరసరఫరాలశాఖకు నివేదించనున్నారు. - మిగతా3లో



## 'దాదా'కు కన్నీటి వీడ్కోలు

- అశ్రునయనాల మధ్య అజిత్ పవార్ అంత్యక్రియలు
- తమ అభిమాన నేత దాదాకు తుది వీడ్కోలు పలికేందుకు వేలాది మంది అంత్యక్రియలు జరిగే ప్రాంతానికి తరలివచ్చారు
- మరత్వాడా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలతో విద్యా ప్రతిష్టాన్ పరిసరాలు కిక్కిరిసిపోయాయి.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక మలుపు



- కేసీఆర్‌కు సిట్ నోటీసులు
- కేసీఆర్ ఇంటికి వెళ్లి నోటీసులు ఇచ్చిన సిట్ అధికారులు
- మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు రావాలని నోటీసులు
- రాష్ట్రంలో రాజకీయ ప్రకంపనలు సృష్టించిన ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో సిట్ దర్యాప్తును వేగవంతం
- అనేక వాంగ్మూలాల్లో కేసీఆర్ పేరు వెలుగులోకి రావడంతో నోటీసులు జారీ

హైదరాబాద్

ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. హైదరాబాద్ నందినగర్‌లో ఉన్న ఆయన నివాసానికి వెళ్లి అందజేశారు. రేపు మధ్యాహ్నం మూడు గంటలకు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. 65 ఏళ్ల వయసు దృష్ట్యా పీఎస్‌కు రావాల్సిన అవసరం లేదని తెలిపారు. విచారణకు హాజరయ్యేందుకు హైదరాబాద్ పరిధిలోని అనువైన ప్రాంతం వివరాలు తెలపాలని సూచించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటికే కేటీఆర్, - మిగతా3లో

# కమలానికి పరీక్ష?

- రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఎదగాలంటే ప్రతి ఎన్నికల్లోనూ బీజేపీ గెలవాల్సిన పరిస్థితి
- ఈ ఫలితాలను బట్టే ప్రజల్లోకి పాజిటివ్ సంకేతాలు వెళ్తాయి
- అధికారంలోని కాంగ్రెస్ పార్టీకి తామే ప్రత్యామ్నాయమని చెప్పుకునే కమలం పార్టీ ఇప్పు డు ఆశలన్నీ మున్సిపల్‌పైనే పెట్టుకుంది
- ఇప్పటికే జాతీయ నాయకత్వం ముగ్గురు ఎన్నికల ఇన్‌చార్జీలు, కో ఇన్‌చార్జీలను నియమించగా త్వరలోనే జాతీయ అధ్యక్షుడితోపాటు పలువురు జాతీయ నాయకులకు ఏకంగా రంగంలోకి



హైదరాబాద్

ఈసారి పురపోరు బీజేపీకి ప్రతిష్టాత్మకంగా మారనుంది. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అంతంత మాత్రంగానే సీట్లు దక్కించుకున్న బీజేపీకి ఈ ఎన్నికలు అగ్నిపరీక్ష కానున్నాయి. అధికారంలోని కాంగ్రెస్ పార్టీకి తామే ప్రత్యామ్నాయమని చెప్పుకునే కమలం పార్టీ ఇప్పు డు ఆశలన్నీ మున్సిపల్‌పైనే పెట్టుకుంది. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఎదగాలంటే ప్రతి ఎన్నికల్లోనూ బీజేపీ గెలవాల్సిన పరిస్థితి. ఈ ఫలితాలను బట్టే ప్రజల్లోకి పాజిటివ్ సంకేతాలు వెళ్తాయి.మొదటి నుంచి తమకు అర్బ న్ (పట్టణ) ప్రాంతాల్లోనే బలం ఉందని చెప్పు కుంటున్న బీజేపీ ఈ ఎన్నికల్లో అత్యధికంగా కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, వార్డులను కైవసం - మిగతా3లో



## మహారాష్ట్ర డిప్యూటీ సీఎంగా పవార్ భార్య

- ఎన్సీపీ కొత్త బాస్ ఆయనేనా..!
- 'సునేత్రను రాష్ట్ర మంత్రివర్గంలోకి తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు
- అజిత్ దాదా వారసత్వాన్ని కొనసాగించేందుకు సునేత్రనే సరైన వ్యక్తి
- రాబోయే మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో కలిసి పోటీ చేసేలా ఎన్సీపీ(ఎస్పీ)తో అజిత్ పవార్ సంప్రదింపులు

## వనం వీడి జనంలోకి సమ్మక్క

- గౌరవసూచకంగా గాల్లోకి ఎస్పీ కాల్పులు
- సమ్మక్క తల్లికి ఘనస్వాగతం పలికిన మంత్రులు సీతక్క, అడ్లూరి లక్ష్మణ్
- సమ్మక్కకు జై అంటూ భక్తులు నినాదాలు
- భక్తుల జయజయధ్వానాలతో కాసేపట్లో గద్దెలపైకి సమ్మక్క



## మౌలిక సదుపాయాల్లో దూసుకెళుతున్న భారత్

- ఆర్థిక సర్వే 2026లో కీలక విషయాలు
- మౌలిక రంగంలో భారత్ దూకుడును వెల్లడించిన ఆర్థిక సర్వే 2025-26
- పదేళ్లలో మూడు రెట్లు పెరిగిన పునరుత్పాదక ఇంధన సామర్థ్యం
- 2014 నుంచి రెట్టింపునకు పైగా పెరిగిన విమానాశ్రయాల సంఖ్య
- జాతీయ రహదారుల నెట్‌వర్క్‌లో 60 శాతం వృద్ధి
- ప్రభుత్వ మూలధన వ్యయం 4.2 రెట్లు పెరిగిందని వెల్లడి



# మహారాష్ట్ర డిప్యూటీ సీఎంగా పవార్ భార్య

మహారాష్ట్ర రాజకీయాల్లో చెరగని ముద్రవేసిన అజిత్ పవార్ దుర్మరణంతో తదుపరి డిప్యూటీ సీఎం ఎవరు? నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నడిపించేది ఎవరు? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నేతలు కొందరు పవార్ స్థానాన్ని ఆశిస్తున్నారు. అయితే.. కొందరు సీనియర్ నాయకులు మాత్రం ఆయన భార్య సునేత్ర పవార్ పేరును ప్రతిపాదిస్తున్నారు. అజిత్ దాదా వారసత్వాన్ని కొనసాగించేందుకు సునేత్రనే సరైన వ్యక్తి అని, అందుకని ఆమెను ఉపముఖ్యమంత్రిగా చూడాలని వారందరూ ఆశపడుతున్నారు.





జడ్జీ ఎన్నికల ప్రచారానికి వెళ్తుండగా బారామతిలో విమానం కుప్పకూలడంతో డిప్యూటీ సీఎం అజిత్ పవార్ దుర్మరణం చెందారు. రాజకీయ చతురుడిగా పేరున్న అజిత్ మరణంతో ఎన్సీపీ నుంచి ఉప ముఖ్యమంత్రి పదవి కోసం పలువురు అశావహులు పోటీలో ఉన్నారు. కానీ, సీనియర్లు అజిత్ భార్య సునేత్ర వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రస్తుతం రాజ్యసభ సభ్యురాలిగా కొనసాగుతున్న ఆమెను డిప్యూటీ సీఎం చేయాలనుకుంటున్నారు. ఎన్సీపీ నాయకుడు, మంత్రి నరహరి జిర్వాల్ గురువారం పీటీఐతో మాట్లాడుతూ.. 'సునేత్రను రాష్ట్ర మంత్రివర్గంలోకి తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నార'ని తెలిపాడు.

ఇప్పటికే సీనియర్లు ప్రఫుల్ పటేల్, ఛగన్ భుజ్‌బల్, ధనంజయ్ ముండు, సునీల్ తట్కరేలు సునేత్రను పరామర్శించి భవిష్యత్ ప్రణాళికలపై మంతనాలు జరిపారు. అజిత్ పవార్ మరణంతో ఉప ఎన్నిక అనివార్యమైన బారామతి నియోజకవర్గం నుంచి సునేత్రను బరిలో ఉంచాలని.. ఆపై ఆమెకు డిప్యూటీ సీఎం పదవిని కట్టబెట్టాలని వారు భావిస్తున్నారు. ఎన్సీపీ సీనియర్లు త్వరలోనే ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌ను కలిసి ఆయనతో ఇదే విషయమై చర్చించేందుకు సిద్ధమౌతున్నారు.

**పార్టీ అధ్యక్షుడిగా ప్రఫుల్?**

రాబోయే మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో కలిసి పోటీ చేసేలా ఎన్సీపీ(ఎస్పీ)తో అజిత్ పవార్ సంప్రదింపులు జరిపారు. ఇప్పుడు ఆయన మరణంతో ఏర్పడిన శూన్యతను భర్తీ చేసే నాయకుడి అవసరం ఎన్సీపీకి ఎంతో ఉంది. దాంతో ప్రస్తుతం ఎన్సీపీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా సేవలందిస్తున్న ప్రఫుల్ పటేల్ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకొనే అవకాశముంది.

జనవరి 28న జరిగిన ఘోర విమాన ప్రమాదంలో అజిత్ పవార్ సహా ఇద్దరు పైలట్లు, ఫ్లైట్ సహాయకురాలు, పవార్ వ్యక్తిగత సహాకుడు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. గురువారం అధికారిక లాంఛనాలతో బారమతిలో అజిత్ పవార్ అంత్యక్రియలు నిర్వహించారు.

# 'దాదా'కు కన్నీటి వీడ్కోలు

విమాన ప్రమాదంలో దుర్మరణం చెందిన మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ అంత్యక్రియలు అశ్రునయనాల మధ్య జరిగాయి. గురువారం బారామతిలోని విద్యా ప్రతిష్ఠాన్ మైదానంలో ప్రభుత్వ లాంఛనాలతో అజిత్‌కు అంతిమ సంస్కారాలు నిర్వహించారు కుటుంబసభ్యులు కేంద్ర మంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కరీ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్, డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిందే, ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్, తదితర రాజకీయ ప్రముఖులు అంతక్రియల్లో పాల్గొన్నారు. గురువారం ఉదయం అజిత్ పవార్ పార్థివదేహాన్ని బారామతిలోని అహల్యాదేవి ఆసుపత్రి నుంచి ఆయన స్వగ్రామం కాటేవాడికి తరలించారు. ఆ తర్వాత అంబులెన్స్‌లో జేడీ మాడ్గుల్కర్ ఆడిటోరియానికి అజిత్‌పవార్ భౌతికకాయాన్ని తరలించారు. అక్కడి నుంచి విద్యా ప్రతిష్ఠాన్ మైదానం వరకు అజిత్ పవార్ అంతిమయాత్ర సాగింది. తమ అభిమాన నేత దాదాకు తుది వీడ్కోలు పలికేందుకు వేలాది మంది అంత్యక్రియలు జరిగే ప్రాంతానికి తరలివచ్చారు. మరత్వాడా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలతో విద్యా ప్రతిష్టాన్ పరిసరాలు కిక్కిరిసిపోయాయి.

**ప్రమాదం ఎలా జరిగిందంటే?**

బుధవారం ఉదయం బారామతి విమానాశ్రయం సమీపంలో జరిగిన ప్రమాదంలో అజిత్ పవార్ దుర్మరణం చెందారు. విమానం రన్‌వేపై దిగేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో కుప్పకూలి మంటల్లో చిక్కుకుంది. బుధవారం ఉదయం వీఎస్ఆర్ వెంచర్స్ ప్రైవేటు లిమిటెడ్‌కు చెందిన లీర్‌జెట్ 45 విమానం అజిత్ పవార్‌ను తీసుకుని ముంబయి నుంచి బయలుదేరింది. అది బారామతికి చేరుకున్నాక ల్యాండింగ్‌కు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) నుంచి అనుమతి




లభించింది. అయితే దృశ్య స్పష్టత లేని కారణంగా రన్‌వే దగ్గరకు వచ్చిన విమానాన్ని పైలట్ మళ్లీ గాల్లోకి లేపారు. విమానాశ్రయం చుట్టూ కొంతసేపు తిరిగాక మరోసారి దిగేందుకు ఏటీసీ అనుమతించింది. దీనికి పైలట్ నుంచి ఎటువంటి తిరుగు సమాధానం (రీడ్ బ్యాక్) రాలేదు. ఆ వెంటనే రన్‌వే చివరన కూలిన విమానం మంటల్లో చిక్కుకుంది. దీంతో అజిత్ పవార్‌తో పాటు మరో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. జిల్లా పరిషత్ ఎన్నికల ప్రచారం నిమిత్తం బారామతికి వస్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. పవార్‌కు భార్య సునేత్ర పవార్ (రాజ్యసభ సభ్యురాలు), ఇద్దరు కుమారులు పార్థ్, జే ఉన్నారు.

**శరద్ పవార్‌కు సరైన రాజకీయ వారసుడు అజితే**

1959, జులై 22న ఆశా, అనంత్‌రావ్ పవార్ దంపతులకు అజిత్ పవార్ జన్మించారు. మరాత్వాడా రాజకీయ దిగ్గజం శరద్‌పవార్ ఆయనకు స్వయానా చిన్నాన్న. బాబాయి అడుగుజాడల్లో నడుస్తూ అజిత్ రాజకీయ రంగ ప్రవేశం చేశారు. 1982లో ఒక చక్కెర కర్మాగారం పరిపాలనా బోర్డు సభ్యునిగా ఎన్నికయ్యారు. 1991లో బారామతి నియోజ కవర్గం నుంచి లోక్‌సభకు ఎన్నికైనప్పటికీ తదనంతరం ఆ స్థానాన్ని తన బాబాయి కోసం త్యజించారు. నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) వ్యవస్థాపకుడైన శరద్ పవార్‌కు సరైన రాజకీయ వారసుడు అజితే అని భావించేంతగా పార్టీ క్షేత్రస్థాయి కార్యకర్తలతో గట్టి అనుబంధాన్ని ఏర్పరచుకు న్నారు. కాలక్రమంలో సొంత బలం కలిగిన నేతగా, వ్యూహకర్తగా ఎదిగారు. నిర్విరామంగా శ్రమించే వ్యక్తిగా గుర్తింపుపొందారు. ఎన్ని వివాదాలు చుట్టుముట్టినా ప్రతి సంక్షోభం నుంచి విజేతగా బయటికి వచ్చారు. రూ.70 వేల కోట్ల నీటిపారుదల కుంభకోణం కానీ, తన కుమారుడు పార్థ్‌తో సంబంధం ఉన్న పుణె భూ వివాదం కానీ అజిత్‌ను ఏమీ చేయలేకపోయాయి. కాంగ్రెస్, శివసేన, బీజేపీ ప్రభుత్వాల్లో ఆయన ఉపముఖ్యమంత్రిగా పనిచేయడం విశేషం.

**పోటీ చేయనని మళ్లీ చేసి విజయం**

పవార్ కుటుంబానికి కంచుకోటగా ఉన్న బారామతిలో కొన్నేళ్లుగా అనూహ్య పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. గత లోక్‌సభ ఎన్నికల్లో అజిత్ పవార్ తన సతీమణి సునేత్రను అభ్యర్థిగా నిలబెట్టగా, శరద్ పవార్ కుమార్తె సుప్రియా సూలే పోటీకి దిగి విజయం సాధించారు. దీంతో బారామతి ప్రజలపై అలక వహించిన అజిత్, ఇంకోసారి ఇక్కడి నుంచి పోటీ చేయనని ప్రకటించారు. ఆ తర్వాత మనసు మార్చుకుని 2024 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు.

# యూజీసీ కొత్త రూల్స్‌పై సుప్రీం కోర్టు స్టే..

# తిరోగమనం వైపు వెళ్తున్నామా అని ప్రశ్న

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ఇటీవల విడుదల చేసిన కొత్త రూల్స్‌పై సుప్రీంకోర్టు గురువారం స్టే విధించింది. 'ఈక్విటీ రెగ్యులేషన్స్' పేరుతో యూజీసీ ఈ నెల 13న విడుదల చేసిన కొత్త నిబంధనలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఈ సందర్భంగా రూల్స్ అమలుపై స్టే విధిస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని బెంచ్ కేంద్ర ప్రభుత్వంతో పాటు యూజీసీకి నోటీసులు జారీ చేసింది. తాజా రూల్స్ స్పష్టంగా లేవని, ఇవి సమాజాన్ని విడదీసేలా లేదా సమాజంలో అలజడి సృష్టించే ప్రమాదం ఉందని కోర్టు వ్యాఖ్యానించింది. "75 ఏళ్ల స్వతంత్ర భారతంలో మనం వర్గాలులేని సమాజాన్ని నిర్మించామా.. లేక సమాజాన్ని మళ్లీ తిరోగమనం వైపు తీసుకెళ్తున్నామా..? తమ సంస్కృతిని పాటిస్తున్న దక్షిణాది వారిపై, ఈశాన్య రాష్ట్రాల విద్యార్థులపై ఇంకా ర్యాగింగ్ చేస్తున్నాం. వారిపై కామెంట్ చేస్తున్నాం. ఇంకా మీరు ప్రత్యేక హాస్టళ్ల గురించి అడుతున్నారు. అదృష్టవశాత్తు మన దేశంలో కులాంతర వివాహాలు జరుగుతున్నాయి. హాస్టళ్లలో అందరూ కలిసే ఉంటున్నారు. అమెరికాలోలాగా నల్లజాతీయులకు, శ్వేత జాతీయులకు వేర్వేరు పాఠశాలలున్నట్లు.. మనం విభజన కలిగిన పాఠశాలలవైపు వెళ్లడం లేదు" అని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ నేపథ్యంలో కొత్త రూల్స్ అమలు నిలిపివేసింది. తదుపరి ఆదేశాలిచ్చే వరకు 2012 నాటి పాత మార్గదర్శకాలే కొనసాగుతాయని స్పష్టం చేసింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా యూజీసీ న్యూ రూల్స్‌కు వ్యతిరేకంగా జనరల్ కేటగిరి విద్యార్థులు, పౌరులు ఉద్యమం చేస్తున్న సంగతి



తెలిసిందే. రోహిత్ వేముల, పాయల్ తద్వి వంటి బలహీనవర్గాల విద్యార్థుల ఆత్మహత్యల నేపథ్యంలో.. యూనివర్సిటీ క్యాంపస్‌లలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ,మహిళల రక్షణ కోసం యూజీసీ 'ఈక్విటీ రెగ్యులేషన్స్ 2026' పేరుతో కొత్త రూల్స్ తీసుకొచ్చింది. దీనిలో భాగంగా ప్రత్యేక కమిటీలు ఏర్పాటై.. వాటిలో ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ సభ్యులు తప్పనిసరిగా ఉంటారు. అలాగే ఈ నిబంధనలు పాటించని యూనివర్సిటీలు, విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేస్తారు. అయితే, ఈ నిబంధనల వల్ల తమకు అన్యాయం జరుగుతుందని జనరల్ కేటగిరి విద్యార్థులు మండిపడుతున్నారు. దేశవ్యాప్తంగా ఆందోళనలకు దిగుతున్నారు. మరోవైపు ఈ రూల్స్‌ను ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు చెందిన వారు సమర్థిస్తున్నారు.

## మౌలిక సదుపాయాల్లో దూసుకెళుతున్న భారత్..

భారతదేశ వృద్ధి వ్యూహంలో మౌలిక సదుపాయాల రంగం కేంద్ర స్థానంలో ఉందని, ఈ రంగంలో ప్రభుత్వ మూలధన వ్యయం స్థిరంగా పెరుగుతోందని ఆర్థిక సర్వే 2025-26 స్పష్టం చేసింది. ఇవాళ విడుదల చేసిన ఈ సర్వే ప్రకారం, ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడంలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామి దేశాల్లో ఒకటిగా నిలిచింది. తక్కువ, మధ్య ఆదాయ ఆర్థిక వ్యవస్థలలో మౌలిక సదుపాయాల కల్పనలో ప్రైవేట్ పెట్టుబడుల విషయంలో ప్రపంచ బ్యాంకు ర్యాంకింగ్స్‌లో భారత్ టాప్-5 దేశాల్లో ఒకటిగా నిలిచింది. పీఎం గతిశక్తి, జాతీయ లాజిస్టిక్స్ పాలసీ వంటివి ఈ వృద్ధికి దోహదపడ్డాయని సర్వే పేర్కొంది. దీనివల్ల లావాదేవీల ఖర్చులు, ప్రాజెక్టుల అమలులో రిస్కులు తగ్గాయి. ప్రభుత్వ మూలధన వ్యయం ఎఫ్‌వై18లో రూ. 2.63 లక్షల కోట్ల నుంచి ఎఫ్‌వై26 నాటికి రూ. 11.21 లక్షల కోట్లకు, అంటే దాదాపు 4.2 రెట్లు పెరిగింది. జాతీయ రహదారుల నెట్‌వర్క్ 2014లో 91,287 కిలోమీటర్ల నుంచి 2026 డిసెంబర్ నాటికి 1,46,572 కిలోమీటర్లకు విస్తరించింది. విమానయాన రంగంలో విమానాశ్రయాల సంఖ్య 2014లో 74 నుంచి 2025 నాటికి 164కు పెరిగింది. రైల్వే నెట్‌వర్క్‌లో 99.1 శాతం విద్యుదీకరణ పూర్తయింది. 'మారిటైమ్ ఇండియా విజన్' వంటి పథకాలతో భారత పోర్టుల పనితీరు మెరుగుపడి, 7 పోర్టులు ప్రపంచ బ్యాంకు టాప్ 100 జాబితాలో స్థానం దక్కించుకున్నాయి. విద్యుత్ రంగంలోనూ భారీ విస్తరణ జరిగింది. మొత్తం స్థాపిత సామర్థ్యం 509.74 గిగావాట్లకు చేరగా, ఇందులో పునరుత్పాదక ఇంధన వాటా దాదాపు 49.83 శాతంగా ఉంది. గత దశాబ్ద కాలంలో పునరుత్పాదక ఇంధన సామర్థ్యం మూడు రెట్లకు పైగా పెరిగి 253.96 గిగావాట్లకు చేరుకుందని సర్వే తెలిపింది. పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో మూడో స్థానంలో ఉంది.

## ఈయూ ఒప్పదంతో లక్ష్యాలు సాకారం



**న్యూఢిల్లీ:** భారతదేశం ప్రపంచ వేదికపై తనదైన ముద్రను మరింత బలోపేతం చేసుకుంటోంది. ఐరోపా సమాఖ్య (ఈయూ)తో కుదుర్చుకోబోయే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ)కేవలం ఒక ఒప్పందం మాత్రమే కాదని, ఇది నవ భారతపు ప్రతిష్టాత్మక లక్ష్యాలకు నిదర్శనమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. గురువారం పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల ప్రారంభానికి ముందు మీడియాను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రధాని.. కొత్తగా తెరుచుకుంటున్న అంతర్జాతీయ మార్కెట్లను అందిపుచ్చుకోవాలని దేశీయ తయారీదారులకు పిలుపునిచ్చారు. మంగళవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేసిన ప్రసంగంపై ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. అది కేవలం అధికారిక ప్రసంగం మాత్రమే కాదని, 140 కోట్ల భారతీయుల నమ్మకానికి, సామర్థ్యానికి ముఖ్యంగా యువత ఆకాంక్షలకు అద్దం పడుతోందని అన్నారు. దేశ భవిష్యత్తుపై రాష్ట్రపతి గీసిన ఒక స్పష్టమైన రోడ్ మ్యాప్ మాదిరిగా ఆ ప్రసంగం ఉందని మోదీ అభివర్ణించారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా పార్లమెంటు సభ్యులకు (ఎంపీలు) రాష్ట్రపతి చేసిన సూచనలను ప్రధాని గుర్తు చేశారు. 2026 కొత్త ఏడాది ఆరంభంలో పార్లమెంటు సభ్యులంతా అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తారని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులంతా రాష్ట్రపతి వెలిబుచ్చిన అంచనాలను దృష్టిలో ఉంచుకుని, సభా కాలాన్ని సద్వినియోగం చేసుకుంటూ, అర్థవంతమైన చర్చల్లో పాల్గొంటారని తాను నమ్ముతున్నట్లు ప్రధాని పేర్కొన్నారు. మారుతున్న ప్రపంచ ఆర్థిక పరిణామాల నేపథ్యంలో భారత తయారీదారులు అంతర్జాతీయ స్థాయి నాణ్యతతో పోటీ పడాలని ప్రధాని సూచించారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల ద్వారా లభించే అవకాశాలను వినియోగించుకుని, భారత్‌లో తయారైన ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్లను ఏలాలని ఆయన ఆకాంక్షించారు. ఈ బడ్జెట్ సమావేశాల ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను మరింత పటిష్టం చేసే కీలక నిర్ణయాలు వెలువడనున్నాయని మోదీ తెలిపారు. రాష్ట్రపతి ప్రసంగం 140 కోట్ల భారతీయుల ఆత్మవిశ్వాసానికి ప్రతిబింబమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. 21వ శతాబ్దం రెండో క్వార్టర్‌కు తొలి బడ్జెట్ ఇది ఒక చారిత్రక ఘట్టమని, అలాగే 2047 'వికసిత భారత్' లక్ష్యానికి కీలకమైన 25 ఏళ్ల ప్రారంభమన్నారు. వరుసగా 9వసారి మహిళగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెడుతున్నారని అన్నారు. భారత్ నేడు ప్రపంచానికి ఆశాకిరణంగా, ఆకర్షణ కేంద్రంగా ఉందని, భారత్‌ఈయూ ఫ్రీ ట్రేడ్ ఒప్పందం యువతకు, పరిశ్రమలకు పెద్ద అవకాశమని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

దేశీయ తయారీదారులు నాణ్యతపై దృష్టి పెట్టాలని, 27 ఈయూ దేశాల మార్కెట్లు భారత్‌కు పూర్తిగా తలుపులు తెరుచుకున్నాయని ప్రధాని తెలిపారు. రైతులు, మత్స్యకారులు, సేవారంగానికి ఫ్రీ ట్రేడ్‌తో లాభాలు ఉంటాయన్నారు. రిఫార్మ్, పెర్ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్' మార్గంలో ప్రభుత్వం పయనిస్తోందని, పూర్తి వేగంతో 'రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్' సాగుతోందన్నారు. దీర్ఘకాలిక సమస్యలకు దీర్ఘకాలిక పరిష్కారాల దిశగా భారత్ ముందుకు సాగుతోందని, హ్యూమన్ సెంట్రిక్ అభివృద్ధే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. లాస్ట్ మైల్ డెలివరీపై ప్రత్యేక దృష్టి పెట్టామని, ఇది అడ్డంకుల కాలం కాదని, పరిష్కారాల కాలమని ప్రధాని పేర్కొన్నారు.

## దేశంలో వీధికుక్కల సమస్య...

## తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీంకోర్టు



దేశవ్యాప్తంగా వీధి కుక్కల నిర్వహణ, ప్రజల భద్రతకు సంబంధించిన సుమోటో కేసులో సుప్రీంకోర్టు తన తీర్పును రిజర్వ్ చేసింది. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రం, జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ భారత జంతు సంక్షేమ బోర్డు సహా అన్ని వర్గాల వాదనలను సుదీర్ఘంగా విన్న తర్వాత జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్.వి. అంజారియాలతో కూడిన ధర్మాసనం గురువారం ఈ నిర్ణయం తీసుకుంది. వారం రోజుల్లోగా తమ లిఖితపూర్వక వాదనలను సమర్పించేందుకు అన్ని పక్షాలకు సమయం ఇచ్చింది. విచారణ సందర్భంగా, వీధి కుక్కల స్టెరిలైజేషన్ కేంద్రాల లెక్కల్లో భారీ వ్యత్యాసాలు ఉన్నాయని జంతు సంక్షేమ బోర్డు కోర్టు దృష్టికి తెచ్చింది. దేశవ్యాప్తంగా గుర్తింపు పొందినవి 76 కేంద్రాలు మాత్రమే ఉండగా, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం 883 ఉన్నాయని నివేదికలు సమర్పించాయని తెలిపింది. ఈ లెక్కల్లోని తేడాలపై, నిధుల వినియోగంపై ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. గుర్తింపు కోసం పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటినీ నిర్దేశిత సమయంలోగా పరిష్కరించాలని జంతు సంక్షేమ బోర్డును ఆదేశించింది. ఈ సుమోటో విచారణలో భాగంగా కుక్కల ప్రేమికులు, కుక్కకాటు బాధితులు, జంతు హక్కుల కార్యకర్తల వాదనలను కూడా కోర్టు పరిగణనలోకి తీసుకుంది. యానిమల్ బర్త్ కంట్రోల్ (ఏబీసీ) నిబంధనల అమలు, ప్రజల భద్రత, కుక్కల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించడం వంటి అంశాలపై ఈ కేసు దృష్టి సారించింది. గతంలో, 2025 ఆగస్టులో జస్టిస్ జె.బి. పార్దివాలా నేతృత్వంలోని మరో ధర్మాసనం ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో వీధి కుక్కలన్నింటినీ వెంటనే పట్టుకుని షెల్టర్లకు తరలించాలని కఠిన ఆదేశాలు జారీ చేసింది. అయితే, ఆ తీర్పుపై తీవ్ర వ్యతిరేకత రావడంతో ప్రస్తుత త్రిసభ్య ధర్మాసనం ఆ ఉత్తర్వులను సవరించింది. కుక్కలను తరలించే బదులు, ఏబీసీ నిబంధనల ప్రకారం వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ చేసి తిరిగి అవే ప్రాంతాల్లో వదిలిపెట్టాలని స్పష్టం చేసింది. తాజాగా వాదనలు ముగియడంతో తుది తీర్పుపై ఉత్కంఠ నెలకొంది.

# బోగస్ కార్డుల ఏరివేత?

-మొదటిపేజీ తరువాయి

తెలుపు రేషన్ కార్డుకు ఎవరు అనర్హులంటే? :
కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల్లో ఉద్యోగం చేస్తున్నవారు
నాలుగు ఎకరాల పైబడి పొలం ఉన్నవారు
రూ. 8లక్షల ఆదాయం మించి ఉన్నవారు

**ఇన్‌కం ట్యాక్స్‌ను చెల్లిస్తున్నవారు**

పైన వివరించిన కేటగిరీల వారు రేషన్ పొందేందుకు అనర్హులు. అయితే ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న వారిలో అధికశాతం మంది తెల్ల రేషన్ కార్డును కలిగి ఉన్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లావ్యాప్తంగా దాదాపు 50 వేలకుపైగా బోగస్ కార్డులున్నట్లు అధికారులు ప్రాథమికంగా గుర్తించినట్లుగా సమాచారం. మృతుల పేర్లతోపాటు పెళ్లి చేసుకొని వెళ్లినవారివి రెండు చోట్ల రేషన్ కార్డులు ఉంటున్నాయి. దీంతో నెలనెలా వందలాది కిలోల బియ్యం బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతోందని అధికారుల విచారణలో తేటతెల్లమైంది. సన్న బియ్యాన్ని కూడా అక్రమ వ్యాపారులు తక్కువ ధరకు కొనుగోలు చేసి మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాలకు తరలించి అమ్ముకుంటున్నారనేటువంటి ఆరోపణలున్నాయి. బోగస్ కార్డులతో వైద్య సేవలతోపాటు పింఛన్లను పొందుతున్నట్లు అధికారులు గుర్తించారు. జిల్లాల్లోని అనర్హులను గుర్తించి, ఓ జాబితాను రూపొందించాలని ఉమ్మడి కరీంనగర్ అన్ని రేషన్ దుకాణాల డీలర్లకు ఇప్పటికే ఆదేశాలందాయి. రాష్ట్ర పౌరసరఫరాశాఖ అధికారులు గుర్తించిన పేర్ల జాబితాను అన్ని జిల్లాలకు పంపించారు. మండల రెవెన్యూ కార్యాలయాల(తహసీల్దార్) నుంచి చౌకధరల దుకాణాల డీలర్లకు జాబితా అందించారు. జాబితాలో ఉన్నవారి పేర్లు అర్హులా, అనర్హులా అనే విషయాన్ని గుర్తించాల్సి ఉంది. ఇటీవల కొత్తగా రేషన్ కార్డులు పొందిన వారిలోనూ అనర్హులు ఉన్నట్లుగా తెలుస్తోంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మొత్తం 3048 రేషన్ దుకాణాలుండగా 11,11,270 రేషన్ కార్డులున్నాయి.

**పరిశీలనలో తేలినవారివి తీసేస్తాం**

బోగస్ రేషన్ కార్డుల ఏరివేత ప్రక్రియ ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు జరుగుతుందని రెవెన్యూ ఉన్నతాధికారులు వివరించారు. జాబితాలో పేర్లు ఉన్నంత మాత్రాన ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పరిశీలనలో తేలినవారిని మాత్రమే పరిగణనలోకి తీసుకుంటామని వివరించారు. అన్ని మండలాల్లో జాబితాలు పరిశీలిస్తున్నట్లుగా పేర్కొన్నారు.

**ఈకేవైసీ చేయించుకున్నారా**

రాష్ట్రంలో ఇటీవల కొత్త రేషన్‌కార్డులను పంపిణీ చేసిన సంగతి తెలిసిందే. నూతనంగా రేషన్‌కార్డులు తీసుకున్న వారంతా ఈ-కేవైసీ ప్రక్రియ చేసుకోవాలని అధికారులు స్పష్టం చేస్తున్నారు. కార్డులో పేర్లున్న కుటుంబ సభ్యులందరూ దగ్గరలోని రేషన్ దుకాణానికి వెళ్లి ఈ-పాస్ యంత్రంలో బయోమెట్రిక్ వేలిముద్రలు అప్‌డేట్ చేయించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ప్రతి ఒక్కరూ ఈ-కేవైసీ నమోదు చేయుంచుకోవాలని గత రెండేళ్ల నుంచి ప్రభుత్వం పలుమార్లు విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ కొంతమంది పెడచెవిన పెడుతున్నారు. అయితే ఇప్పటికే పలుమార్లు గడువు పెంచుకుంటూ వెళ్తోంది.

**బియ్యం నిలిపివేస్తామని పలుమార్లు హెచ్చరించినా**

ఈ-కేవైసీ చేయించుకొని వారికి రేషన్ సరఫరా నిలిపివేస్తామని ప్రభుత్వం గతంలో పలుమార్లు హెచ్చరించింది. అయినప్పటికీ కొంతమంది ఇంకా ఆలస్యం చేస్తూనే ఉన్నారు. అయితే ఈ హెచ్చరికకు కారణం ఆధార్‌కు ఈ-పాస్ మిషన్‌కు అనుసంధానం చేయడంతో బినామీ పేర్లమీద బియ్యం తీసుకోకుండా అడ్డుకట్ట వేయడం సులభం అవుతుంది. దీంతో రేషన్ షాప్‌లలో బియ్యం పంపిణీ మరింత సమర్ధ వంతంగా అమలు చేయవచ్చు. ఈ కారణాల వల్ల ఈ-కేవైసీ నిబంధన తప్పనిసరి విధానంగా చేశారు. ఈకేవైసీ అమలు చేయడం వల్ల బోగస్ కార్డులను ఏరివేసేందుకు అవకాశం ఉంటుంది.

# మొక్కు తీర్చుకునేందుకు ఎడ్లబండ్లే



**వరంగల్ :** మేడారం సమ్మక్క సారలమ్మ జాతర అత్యంత వైభంగా జరుగుతోంది. హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వరకూ మాత్రమేకాదు, తెలుగు రాష్ట్రాలు, దూరప్రాంతాల నుంచి రోజూ లక్షలాదిగా భక్తులు మేడారం జతరకు తరలివెళుతున్నారు.మేడారం సమ్మక్కా ,సారలమ్మ జాతర దర్శించుకోవడానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని వివిధ ప్రాంతాల నుంచి కాలినడకన వచ్చేవారు. ఆ తరువాత కాలంలో ఎడ్ల బండ్లపై రావడం ఆనవాయితీగా మారింది. వ్యవసాయ ఆధారిత గ్రామాలు కావడంతో తెలుగు రాష్ట్రాల నుంచి ఎడ్లబండ్లపై అమ్మవారి జాతరకు ఓ నాలుగు రోజుల ముందే కుటుంబ సమేతంగా బయలుదేరేవారు. ముఖ్యంగా తెలంగాణలో ప్రతీ గ్రామం నుంచి బండెనక బండి కట్టి, పదహారు బళ్లు కట్టి అన్నట్లుగా ఒక్కో ఊరు నుంచి వందల బళ్లు మేడారం జాతరకు కదిలేవి. ఈ ఏడాది కూడా ఎడ్ల బండి సెంటిమెంట్ విషయంలో ఎక్కడా తగ్గేదే లేదంటున్నారు మేడారం భక్తులు. ఏఐ యుగంలోకి ప్రవేశించినా ఎడ్ల బండ్లంటేనే అమ్మవారికి మహా ఇష్టమంటున్నారు. ఈ ఏడాది మేడారం జాతరకు తెలంగాణ ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేనంతగా అద్భుతంగా ఏర్పాట్లు చేసింది. మేడారం ప్రాంగణాన్ని వందల కోట్లతో కన్నుల పండుగగా అభివృద్ధి చేయడమేకాదు, దూర ప్రాంతాల నుండి మేడారం వెళ్లే భక్తుల కోసం వేలాదిగా ఆర్టీసి బస్సు సర్వీసులు నడపడమేకాదు, ఏకంగా తొలిసారి రెండు హెలికాప్టర్ల ను ఏర్పాటు చేసి గంటన్నరలో మేడారం దర్శనం చేసి తీసుకొచ్చేందుకు సర్వం సిద్ధం చేసింది. హనుమకొండలో మీరు అలా హెలికాప్టర్ ఎక్కితే కేవలం 35 నిమిషాల్లో మేడారం , 30నిమిషాల్లోపు మేడారం దర్శనం, మరో 35 నిమిషాల్లో తిరిగి హనుమకొండకు చేర్చేలా హెలికాప్ట్ సేవలు అందుబాటులోకి తెచ్చారు. ఒక్కో వ్యక్తికి 36వేలు టిక్కెట్ ఖర్చుతో మొత్తం మేడారం దర్శనం అనుభూతి కల్పిస్తున్నారు.కేవలం గంటన్నరలోనే దర్శనం పూర్తి చేసుకునే అవకాశంతోపాటు అందుబాటులో ఆర్టీసి బస్సులు, ప్రవేటు వాహనాలు ఇలా అనేక మార్గాల ద్వారా మేడారం చేరుకునే సదుపాయాలు ఉన్నా, నేటికీ తెలంగాణలోని అనేక గ్రామాల నుండి ఎడ్ల బండ్లపై భక్తులు భారీగా తరలిరావడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. మాకు మగ బిడ్డ పుడితే ఎడ్ల బండిపై మేడారం వస్తామని మొక్కుకున్నాం. అమ్మ అనుగ్రహించింది ,మగ బిడ్డ పుట్టాడు. అందుకే ప్రతీ ఏడాది ఎడ్ల బండిపైనే మేడారం గద్దెలను దర్శించుకుంటున్నామని జాతరకు వస్తున్న కొందరు భక్తులు చెబుతున్నారు. ఇలా కొందరు సంతానం కోసం, మరికొందరు అనుకున్నది సాధించడం కోసం.. ఇలా మొక్కులు తీరడంతో ఎడ్ల బండ్లపైనే ప్రతీ జాతరకు సుదూర ప్రాంతాల నుండి సైతం తరలివస్తున్నారు.ఒక్కో ఎడ్ల బండిపై ఒక్కో కుటుంబం , వారితోపాటు అమ్మవారికి మొక్కులు తీర్చుకోవడానికి మేకపోతు,నాటు కోడి, నాలుగు రోజులకు అవసరమైన మద్యం, ఎడ్లకు ఓ ఐదు రో?జులకు సరిపడా ఎండుగడ్డి, ఎడ్ల బండ్లు మధ్యలో ఆపి సేదతీరెందుకు , పొలామధ్యలో డారాలు వేసి రాత్రి సమయంలో నిద్రించేందుకు పరదాలు, వంటకు అవసరమైన రైస్, కూరగాయలు, ఉప్పు, పప్పు, కట్టెలు, ఇలా అన్నీ ఎడ్ల బండిపైన సర్దుకుని మేడారం జాతరకు కుటుంబ సమేతంగా బయలుదేరడం తరతరాలుగా లక్షలాది మంది భక్తులకు ఓ సెంటిమెంట్ గా వస్తోంది. తెల్లవారుజామున లేచి, ఆరోజుకు సరిపడా మూడుపూటల భోజనం సిద్దం చేసుకుని ఇంటి వద్ద మొదలైన మేడారం ప్రయాణం, ప్రతీ పది లేదా పదిహేను కిలోమీటర్లకోసారి ఎడ్లను ఆపి, కాసేపు అందమైన పంటచేల మధ్యలో , ఆహ్లాదరకమైన అడవి మార్గంలో సేద తీరుతీరుతుంటారు. వాగులకు సమీపంలో భోజనం చేయడం, రాత్రి సమయంలో అక్కడే డేరాలు వేసుకుని నిద్రించడం, తిరిగి తెల్లవారుజామున మళ్లీ ప్రయాణం మొదలుపెట్టడం.. ఇలా మేడారం చేరుచుకునే మార్గమధ్యలో ఎడ్లబండి ప్రయాణం అంటే మాటల్లో చెప్పలేని సరికొత్త అనుభూతి అనడంలో ఏ మాత్రం సందేహంలేదు. అన్నదమ్ములు, ఆడపడుచులు, అక్క చెల్లెళ్లు , అత్త కోడళ్లు.. ఇలా అంతా తమ ఎడ్లబండ్లపై మేడారం సమీపంలో ఒకేచోటకు చేరుకుంటారు. అక్కడే ఎడ్లబండ్లకు డేరాలు కట్టి గుడారాలుగా మార్చుకుంటారు. అలా నాలుగు రోజులపాటు మేడారం పరిసర ప్రాంతాల్లో ఎన్నో కుటుంబాలు ఒక్కటై మేడారం గద్దెల వద్ద మొక్కులు తీర్చుకుంటారు. మందు ,ముక్క లేకుండా జాతర పూర్తవ్వదనే విషయం తెలిసిందే.. అలా సరదాగా గడపడం కోసం రెండేళ్ల కోసారి తెలంగాణలో రైతుల కుటుంబాలేకాదు, రైతులను నమ్ముకున్న ఎద్దులు సైతం ఎదురుస్తుంటాయట, ఓ ఏడాది జాతరకు వెళ్లిన ఎద్దులు, అదే మార్గం గుర్తుపెట్టుకుని రైతు చెప్పకుండానే మేడారం జాతర వద్దకు తీసుకెళ్లడం మరో విశేషంగా చెప్పవచ్చు.

# మేడారంలో భగ్గుంటున్న ధరలు



**వరంగల్ :** మేడారం జాతర ప్రారంభమైంది. వనదేవతల దర్శనానికి భక్తులు భారీగా తరలివస్తున్నారు. అయితే, జాతర నేపథ్యంలో కొబ్బరికాయల నుంచి కోళ్లు, మేకల ధరలు, ఇళ్ల అద్దెల వరకు అన్నీ ఆకాశాన్నంటుతున్నాయి. స్థానికులు ఇళ్లలో కనీస వసతులు లేకున్నా అధిక మొత్తంలో అద్దెలు వసూలు చేస్తూ భక్తులను దోచుకుంటున్నారు. చెట్టు నీడకు కూడా కిరాయి వసూలు చేయడం గమనార్హం. ఈ మూడు రోజులు ధరలు మరింత పెరుగుతాయంటున్నారు. పెరిగిన ధరలతో భక్తులు ఇబ్బంది పడుతున్నారు.తెలంగాణ కుంభమేళా మేడారం జాతర ప్రారంభమైంది. నేటి నుంచి నాలుగు రోజుల పాటు జరగనున్న వనదేవతల జాతరకు భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాక, పక్క రాష్ట్రాల నుంచి కూడా భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. తెలంగాణ జాతరకు వెళ్లే భక్తుల కోసం టీజీఆర్టీసీ 4 వేల బస్సులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసింది.దిలా ఉంటే జాతర నేపథ్యంలో మేడారం పరిసర ప్రాంతాల్లో ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. కొబ్బరికాయ మొదలు అమ్మలకు సమర్పించే బంగారం (బెల్లం), కోళ్లు, మేకల ధరలతో పాటు, ఇళ్లు, ప్రత్యేక గదుల అద్దెలను భారీగా పెంచి భక్తులను దోచుకుంటున్నారు. ఆఖరికి చెట్టు నీడకు కూడా కిరాయి వసూలు చేస్తున్నారంటే జాతరలో దోపిడీ ఏ స్థాయిలో జరుగుతుందో ఊహించవచ్చు.మేడారం జాతరలో భాగంగా భక్తులు మొక్కులు చెల్లించుకోవడానికి బంగారం (బెల్లం)తో పాటు కోళ్లు, మేకలను సమర్పిస్తారు. ఇదే అదునుగా మేడారం జాతర వద్ద కోళ్లు, మేకల ధరలను భారీగా పెంచారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు వెంట తీసుకురాలేక, జాతరకు వచ్చాక అక్కడే కొనుగోలు చేస్తుంటారు. ఈ క్రమంలో వ్యాపారులు ధరలను రెట్టింపు చేశారు.మేకపోతు లైవ్ కిలో రూ. 420 ఉండగా, మేడారంలో మాత్రం రూ. 900 నుంచి రూ. 1000 వరకు అమ్ముతున్నారు. మటన్ ధర రూ. 1500 వరకు పలుకుతోంది. బయట రూ. 170-180 కి దొరికే కిలో కోడిని జాతర దగ్గర రూ. 300-350 వరకు అమ్ముతున్నారు. మొన్నటి వరకు కూడా కిలో రూ. 350-400 ఉన్న నాటుకోడిని ఇప్పుడు రూ. 700లకు అమ్ముతున్నారు. జాతర చివరి మూడు రోజుల్లో ఈ ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది.ఇళ్ల అద్దెలు కూడా భక్తులకు చుక్కలు చూపిస్తున్నాయి. కనీస వసతి సౌకర్యాలు లేకపోయినా సరే అద్దెలు ఆకాశాన్నంటాయి. ఆఖరికి చెట్ల నీడలో సేదతీరడానికి కూడా అద్దెలు వసూలు చేస్తున్నారు. పిల్లలు, వృద్ధులతో వచ్చిన భక్తులు ఉండటానికి ఇళ్లు వెతుకుతుండటంతో స్థానికులు భారీ మొత్తంలో అద్దెలు వసూలు చేస్తున్నారు. ఒక్క ఫ్యాన్ తప్ప మరే ఇతర సౌకర్యాలు లేని గదులకు కూడా రోజుకు రూ. 6 వేల వరకు వసూలు చేస్తున్నారు.గదులు దొరకని వారు చెట్ల నీడలో సేదతీరడానికి ప్రయత్నిస్తుండగా, తోట యజమానులు వాటికి కూడా అద్దెలు వసూలు చేస్తున్నారు. జాతరకు దగ్గరలో తోటలున్న స్థానికులు భక్తులకు చెట్లను అద్దెకు ఇస్తున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేయడానికి ఒక్కో చెట్టుకు రూ. 1000 చొప్పున వసూలు చేస్తున్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక మలుపు

-మొదటిపేజీ తరువాయి

హరీశ్‌రావు, సంతోశ్ రావులను ప్రత్యేక దర్యాప్తు బృందం విచారించిన విషయం విధితమే. ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు వేగవంతం : రాష్ట్రంలో రాజకీయ ప్రకంపనలు సృష్టించిన ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో సిట్ దర్యాప్తును వేగవంతం చేసింది. ఇప్పటికే ఈ కేసులో నలుగురు పోలీసు అధికారులను అరెస్ట్ చేయగా, ప్రభాకర్ రావును సైతం పలుమార్లు ప్రత్యేక దర్యాప్తు బృందం విచారించింది. ఈ కేసులో చిన్న చిన్న గ్యాప్స్‌ను కూడా ఫిల్ చేస్తూ సీపీ సజ్జనార్ నేతృత్వంలో ఏర్పాటైన సిట్ ముందుకు వెళ్తోంది. ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావు విచారణ కస్టోడియల్ విచారణ ఆధారంగా కీలక సమాచారాన్ని సేకరించింది. ఇప్పటికే ట్యాపింగ్ బాధితులుగా ఉన్న మొత్తం 618 మందిని దాదాపు అందరి స్టేట్మెంట్‌ను రికార్డ్ చేసిన సిట్ అధికారులు, ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ తర్వాత మరికొంతమందిని పిలిచి విచారిస్తున్నారు.

**ఎస్ఐబీ ఏఎస్పీ ఇచ్చిన ఫిర్యాదుతో**

స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా 2024 మార్చి 10న పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదైంది. అప్పటి నుంచి ఈ కేసు అనేక కీలక మలుపులు తిరుగుతూ, అక్రమ నిఘాకు సంబంధించిన తీవ్రమైన ఆరోపణలను వెలుగులోకి తెచ్చింది. వీసీ సజ్జనార్ నాయకత్వంలో మరో సిట్ ఏర్పాటు చేసిన తర్వాత దర్యాప్తు మరింత వేగవంతమైంది. దీని తర్వాత సిట్ ఇటీవల ఎమ్మెల్సీ నవీన్ రావు, మాజీ మంత్రి హరీశ్ రావు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ కుమార్‌లను విచారించింది. వారి వాంగ్మూలాలను నమోదు చేయడంతో పాటు, విచారణ ప్రక్రియ మొత్తాన్ని వీడియో తీశారు. అనేక వాంగ్మూలాల్లో కేసీఆర్ పేరు వెలుగులోకి రావడంతో, ఇప్పుడు ఆయనకు నోటీసులు జారీ చేయాలని సిట్ నిర్ణయించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. రాధాకిషన్ రావు తన వాంగ్మూలంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్ పాత్ర గురించి ప్రస్తావించినట్లు ఆరోపణలు వచ్చాయి. భుజంగ రావు కూడా ప్రభాకర్ రావు నియామకం గురించి ప్రస్తావిస్తూ కేసీఆర్ పేరు చెప్పినట్లు సమాచారం. ఈ కేసులో పాలుపంచుకున్న సీనియర్ అధికారులు సంబంధిత కాలంలో మాజీ ముఖ్యమంత్రి అధికారిక నివాసమైన ప్రగతి భవన్‌ను తరచుగా సందర్శించారని భుజంగ రావు తన వాంగ్మూలంలో పేర్కొన్నారు. ఈ వాంగ్మూలాలు, వాటికి మద్దతుగా లభించిన ఆధారాల ఆధారంగా సిట్ తన దర్యాప్తును ముందుకు తీసుకెళ్తుందని భావిస్తున్నారు. కేసీఆర్‌కు నోటీసులు జారీ చేయడంతో దర్యాప్తు కీలక దశలోకి ప్రవేశించింది. రాబోయే రోజుల్లో ఇది మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది.

**ఇటీవలే కేటీఆర్‌ను లోతుగా విచారించిన సిట్**

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేటీఆర్‌ను ఇటీవల ప్రత్యేక దర్యాప్తు బృందం లోతుగా విచారించింది. ఆయనను పలు అంశాలపై అధికారులు ప్రశ్నించినట్టు తెలిసింది. పార్టీకి ఎలక్టోరల్ బాండ్లు, విరాళాలు సమకూర్చిన వారిలో పలువురు వ్యాపారుల మొబైల్స్ నిఘాలో ఉన్నట్లుగా సిట్‌కు ఆధారాలు లభించాయి. ఈ నేపథ్యంలోనే అధికారులు పలు ప్రశ్నలు అడిగినట్లుగా తెలిసింది. ఆయా ఫోన్ నెంబర్లతో ఉన్న జాబితాను కేటీఆర్ ముందు ఉంచి విచారించినట్లు సమాచారం. అలాగే ఫోన్ ట్యాపింగ్ ద్వారా తమను బెదిరించి బీఆర్ఎస్‌కు ఎలక్ట్రోరల్ బాండ్లు సమకూర్చే విధంగా చేశారంటూ కొంతమంది వ్యాపారులు ఇచ్చిన ఫిర్యాదులపై ప్రశ్నించగా, అలాంటిదేమీ లేదని కేటీఆర్ సమాధానం ఇచ్చారు. వ్యాపారులు తమకు స్వచ్ఛందంగానే విరాళాలను ఇచ్చారని చెప్పినట్లు సమాచారం.

## దేశంలోని అత్యంత ప్రమాదకరస్థితిలోని మూడు డ్యామ్‌లలో మేడిగడ్డ

-మొదటిపేజీ తరువాయి

50 ఏళ్లకు పైబడిన డ్యామ్‌లు 1,681 ఉన్నాయని జల్‌శక్తి శాఖ తెలిపింది. గత సంవత్సరం వర్షాకాలం కంటే ముందు 6,524 డ్యామ్‌లు తనిఖీ చేశామని కేంద్రం వెల్లడించింది. వర్షాకాలం అనంతరం మరో 6,553 డ్యామ్‌లు తనిఖీ చేసినట్లు తెలిపింది. ఈ తనిఖీలలో మూడు డ్యామ్‌లు అత్యంత ప్రమాదకరంగా ఉన్నట్లు వెల్లడైందని పేర్కొంది. వాటిలో తెలంగాణలోని మేడిగడ్డ, ఉత్తరప్రదేశ్‌లోని లోయర్ ఖజురి, ఝార్ఖండ్‌లోని బొకారో డ్యామ్‌లు ఉన్నట్లు వెల్లడించింది. మేడిగడ్డ డ్యామ్‌కు సంబంధించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించినట్లు జల్‌శక్తి శాఖ తెలిపింది.

## వనం వీడి జనంలోకి సమ్మక్క

మేడారం జాతరలో కీలక ఘట్టం రానే వచ్చింది. వనం (చిలకలగుట్ట) వీడి జనంలోకి సమ్మక్క ఆగమనం ప్రారంభమైంది. సమ్మక్క తల్లికి గౌరవసూచకంగా గాల్లోకి ఎస్పీ రాంనాథ్ కేకన్ కాల్పులు జరిపారు. పోలీసులు సమ్మక్క తల్లికి గౌరవవందనం సమర్పించారు. ఆ తల్లికి మంత్రులు సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ ఘనస్వాగతం పలికారు. భక్తులు సమ్మక్కకు జై అంటూ నినాదాలు చేశారు. భక్తుల జయజయధ్వానాలతో సమ్మక్క కాసేపట్లో గద్దెలపైన కొలువుదీరనుంది. బుధవారమే సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు గద్దెలపై కొలువుదీరారు.

## కమలానికి పరీక్ష

-మొదటిపేజీ తరువాయి

చేసుకోవాల్సి ఉంటుంది. ఇందులో భాగంగానే వరుసగా ఎన్నికల సన్నాహక సమావేశాలను నిర్వహిస్తూ నాయకులకు ఇన్‌చార్జ్‌లు దిశానిర్దేశం చేస్తున్నారు. ఇప్పటికే జాతీయ నాయకత్వం ముగ్గురు ఎన్నికల ఇన్‌చార్జ్‌లు, కో ఇన్‌చార్జ్‌లను నియమించగా త్వర లోనే జాతీయ అధ్యక్షుడితోపాటు పలువురు జాతీయ నాయకులకు ఏకంగా రంగంలోకి దింపబోతోందిరాష్ట్రంలో ఏడు కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలు, 2,996 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. నామినేషన్ ప్రక్రియకు రేపటితో ఆఖరు గడువు. అయితే గత మున్సిపల్ ఎన్నికల్లో 322 కౌన్సిలర్లు, కార్పొరేటర్లను బీజేపీ గెలుచుకుంది. వీటితోపాటు ఐదు మున్సిపల్ చైర్మన్లను బీజేపీ తమ ఖాతాలో వేసుకుంది. మొన్న జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 5000 మందిని బరిలోకి దింపి 800 నుంచి 1000 వరకు పంచాయతీలను గెలుచుకుంది.గ్రామీణంలో తమకు పెద్దగా బలం లేదని, పట్టణమే తమ బలమని కమలం పార్టీ ముందు నుంచి అంటోంది. ప్రజల్లోనూ బీజేపీ అంటే అర్బన్ పార్టీ అనే ముద్రనే ఉంది. ఇప్పుడిదే బీజేపీకి అగ్నిపరీక్షగా మారింది. మరోవైపు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కూడా అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నాయి. రాజకీయ పార్టీల గుర్తుల మీద ఈ ఎన్నికలు జరుగనుండటంతో పురపోరులో ఏ పార్టీ బలమెంతో స్పష్టమవుతుంది. తమకున్న పేరును నిలుపుకోవాలన్నా...వచ్చే జీహెచ్ఎంసీ, అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించాలన్నా ఈ ఎన్నికల్లో కచ్చితంగా విజయబావుటా ఎగురవేయాల్సిందే.ఇందులో భాగంగానే బీజేపీ ఈసారి పెద్ద టార్గెట్‌ను పెట్టుకుంది. మొత్తం మున్సిపాలిటీల్లో 50 నుంచి 60 శాతం వరకు గెలవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. అలాగే ఏడు కార్పొరేషన్లలో నాలుగు నుంచి ఐదు వరకు గెలుచుకునేలా వ్యూహాలను అమలు చేస్తోంది. వీటితోపాటు పార్టీ తన ఉనికిని చాటుకునేలా ఎక్కువ కార్పొరేటర్లు, కౌన్సిలర్లను గెలుచుకోవడమే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది.నూతనంగా ఎన్నికైన జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌తో వారం రోజుల క్రితం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు భేటీ అయ్యారు. ఢిల్లీ నుంచి ఆయన వచ్చిన వెంటనే అత్యవసరంగా పార్టీ పదాధికారుల మీటింగ్ నిర్వహించి నాయకులకు దిశానిర్దేశం చేశారు. జాతీయ నాయకత్వం ఇప్పటికే ముగ్గురిని రంగంలోకి దింపిందని, వారికి మున్సిల్ ఎన్నికల ఇన్‌చార్జ్‌లుగా నియమిస్తూ.. మహారాష్ట్ర మంత్రి ఆశిష్ శెలార్‌కు, కోఇన్‌చార్జ్‌లుగా రేఖా శర్మ, అశోక్‌కు బాధ్యతలను అప్పగించిందని పేర్కొన్నారువీరు ముఖ్యనాయకులతో వరుసగా ఎన్నికల సన్నాహక సమావేశాలను నిర్వహిస్తూ ఎన్నికల వ్యూహాలను రచిస్తున్నారు. పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలకు ఆయా జిల్లాలు, నియోజకవర్గాలు, పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఎన్నికల టాస్క్‌లను అప్పగించారు. వీటికితోడూ ఇప్పటికే జిల్లా, మున్సిపాలిటీల వారీగా మరికొంత మంది రాష్ట్ర నేతలను ఇన్‌చార్జ్‌లుగా రాష్ట్ర నాయకత్వం నియమించింది. రాష్ట్రవ్యాప్తంగా రెండు భారీ బహిరంగ సభలను నిర్వహించాలని పార్టీ నిర్ణయించినట్లు తెలుస్తోంది.ఫిబ్రవరి 7, 9వ తేదీల్లో వీటిని నిర్వహించాలని ప్లాన్ చేసినట్లు తెలిసింది. ఈ సభలను ఉత్తర తెలంగాణ, దక్షిణ తెలంగాణలో నిర్వహించాలని నిర్ణయించారు. తొలుత ఐదు సభలను నిర్వహించాలని అనుకున్న పార్టీ నేతలు దాన్ని రెండుకు కుదించినట్లుగా తెలిసింది. ఈ సభల ద్వారా ఓటర్లను ఆకర్షించేందుకు బీజేపీ జాతీయ స్థాయి దిగ్గజాలను రంగంలోకి దించుతోంది.పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ సిన్హాతో పాటు కీలక నేత అమిత్‌షా హాజరుకానున్నట్లు తెలుస్తోంది. అయితే ఎన్నికలకు చాలా తక్కువ సమయం ఉండడంతో ఎన్ని సభలు నిర్వహిస్తారో...ఎంత మంది నేతలు వస్తారనేది ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావాలంటే కమలనాథులకు ఈ పురపోరు ఎన్నికలు మాత్రం పరీక్షే అని చెప్పాలి.

# కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడాన్ని ఖండిస్తున్నాం

**పాలన చేతకాక కొత్త కొత్త నాటకాలకు నాంది..**
**తెలంగాణను సాధించిన జాతిపితకు సిట్ నోటీసులు ఇవ్వడం ఏంటి.!**
**కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏకిపారేసిన మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్**

**రాజేంద్రనగర్,జనవరి29(సూర్యరేఖ)** తెలంగాణ జాతిపితకు సిట్ నోటిసులు ఇవ్వడాన్ని సహించేది లేదని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు.కేసీఆర్ కు సిట్ నోటీసులు ఇవ్వడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ. తెలంగాణ జాతిపిత కేసిఆర్ కు సిట్ నోటీసులు ఇవ్వటాన్ని ఖండిస్తూ కేసీఆర్ ను టచ్ చేయడం అంటే తెలంగాణ ఆత్మగౌరవాన్ని టచ్ చేయడమని ఆగ్రహం వ్యక్తం చేశారు.స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసి,దశాబ్దకాలం పాటు తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపిన మహానేత కేసీఆర్ అని తెలిపారు.పాలన చేతకాక,చెప్పుకునే అర్హత ఒక్కటీ లేక,ప్రజల అసలు సమస్యల నుంచి దృష్టి మళ్లించడానికి మున్సిపల్ ఎన్నికల వేళ కాంగ్రెస్ చేస్తున్న చిల్లర డ్రామా అని వ్యాఖ్యానించారు. కేసీఆర్ కు ఇచ్చిన సిట్ నోటీసులు మరో అధ్యాయం మాత్రమే అని ఏద్దేవా చేశారు.రాష్ట్రాన్ని నిలబెట్టిన నాయకుడిని నోటీసులతో భయపెడతామనుకోవడం రేవంత్ రెడ్డి రాజకీయ అజ్ఞానానికి పరాకాష్ట అని అన్నారు.ఎన్ని ట్రిక్కులు ఆడినా,చివరికి కర్రు కాల్చేది ప్రజలే అని వ్యాఖ్యానించారు.స్వరాష్ట్ర సాధన కోసం ఎన్నో ఉద్యమాలు చేసి,తెలంగాణను సాధించి తెలంగాణ ప్రజలు గర్వించేలా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు నోటీసులు పంపడం ప్రజాస్వామ్యానికి మచ్చ తేవడమే అని వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలు మీకు అధికారం ఇచ్చింది కేసీఆర్ కంటే మెరుగైన పాలన అందిస్తారని ఆశతో గానీ అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రతిపక్ష నాయకులను వేధించడానికి నోటీసులు,విచారణల పేరుతో రాజకీయ కక్ష సాధింపులకు కాదని వెంకటేష్ హితువు పలికారు.ఇది గురు శిష్యులు కలిసి ఆడుతున్న డ్రామా అని,గురువారం మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర జలసంఘం చైర్మన్ నేతృత్వంలో ఢిల్లీలో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కమిటీల సమావేశంలో మన నీళ్లకు ద్రోహం చేస్తూ ఆంధ్రప్రదేశ్ ఎజెండాలో ప్రధానంగా పోలవరం- నల్లమల సాగర్ ప్రాజెక్టు కోసం అనుమతులని అన్నారు.కేసీఆర్ పై సిట్ పేరిట విచారణలు పరాన్న జీవుల కుట్రలు పరాకాష్టకు చేరాయన్నారు.అధికారం ఎవరికీ శాశ్వతం కాదని చరిత్ర మాత్రం తప్పును ఎప్పటికీ క్షమించదన్నారు.తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ ఉంటారన్నారు.కేసీఆర్ గుండెల్లో తెలంగాణ ప్రజలే ఉంటారని వ్యాఖ్యానించారు.



# క్రీడాకారుల నైపుణ్యం వెలికి తీసేందుకే సీఎం కప్ పోటీలు

**రాజేంద్రనగర్ మండలంలో సీఎం కప్ పోటీల ప్రారంభం..**


**రాజేంద్రనగర్,జనవరి29(సూర్యరేఖ)** సీఎం కప్ పోటీలతో క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడం సాధ్యమవుతుందని రాజేంద్రనగర్ మండల తహశీల్దార్ బీ.రాములు,మండల విద్యాధికారి శంకర్ రాథోడ్,లు అన్నారు. బుధవారం రాజేంద్రనగర్ మండల స్థాయి టోర్నమెంట్ కం సెలక్షన్,ను శివరాంపల్లి జడ్పీహెచ్ఎస్ లో వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మండల స్థాయి టీంను తాలూకా స్థాయిలో మంచి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని సూచించారు.చదువుతోపాటు క్రీడలు కూడా అవసరమని సూచించారు.క్రీడల వల్ల మానసిక ఉల్లాసంగా శారీరక దృఢత్వాన్ని ఇస్తుందని ఉద్యోగాలలో రెండు శాతం రిజర్వేషన్ ఉంటుందని సూచించారు.సాయంకాలం బహుమతుల ప్రధానోత్సవంలో ఎంఈఓ పాల్గొని క్రీడాకారులకు బహుమతుల ప్రధానోత్సవం చేశారు.ప్రతిభ గల క్రీడాకారులకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. యువత క్రీడల్లోనూ ప్రతిభను చాటాలన్నారు. కబడ్డీలో మొదటి బహుమతి,బాలురు శివరాంపల్లి జెడ్పీహెచ్ఎస్ ద్వితీయ బహుమతి ప్రభుత్వ జూనియర్ కళాశాల రాజేంద్రనగర్,వాలీబాల్ మొదటి బహుమతి బాలికలు మైలార్ దేవ్ పల్లి,ద్వితీయ బహుమతులు సాధించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్య,శ్రీనునాయక్ వ్యాయమ ఉపాధ్యాయులు మండల ఇన్చార్జి కేతావత్ గాంగ్య నాయక్ రంగారెడ్డి బాలస్వామి రెడ్డి,తరుణ్ వెంకట్ ప్రకాష్,అరుణ్ కార్తీక్ ఉపాధ్యాయులు కదుమూరి సుదర్శన్ సరళమ్మ ప్రమిద,కామిశెట్టి వెంకటయ్య పరమేశ తదితరులు పాల్గొన్నారు.





# మహాత్ముని హత్యకు నేపథ్యం

భారత జాతిపిత మహాత్మాగాంధీ దేశ స్వాతంత్ర్య సాధన కోసం ఎన్నో సార్లు నిరాహార దీక్షలు చేపట్టారు. అయితే గాంధీజీ స్వతంత్రం వచ్చిన తరువాత నిరాహారదీక్ష కూడా చేసారు. ఆ నిరాహార దీక్షనే మహాత్ముని హత్యకు కారణం అవుతుందని ఎవరూ ఊహించి ఉండరు. స్వాతంత్ర్యానంతరం గాంధీ ప్రయత్నాలు హిందూ - ముస్లిం విద్వేషాలను నివారించడానికి పరిమిత మయ్యాయి. ముస్లిం నాయకుడైన మహమ్మద్ ఆలీ జిన్నాను ప్రధాని మంత్రిగా చేసైనా దేశ విభజనను ఆపాలని గాంధీ భావించారు. ఇది హిందూ - ముస్లింల మధ్య మరింత చిచ్చురాజేసింది. నెహ్రూ, సర్దార్ వల్లబాయ్ పటేల్‌లు గాంధీ విధానాన్ని వ్యతిరేకించారు. విభజన జరిగితేనే అల్లర్లు సమసి పోతాయని వారు భావించారు. దేశ విభజనో..అంతర్గత యుద్ధమో తేల్చుకోండని జిన్నా పిలుపు నివ్వడం గాంధీని ఇరకాటంలో పడేసింది. 1947 ఆగస్టు 15న దేశమంతా సంబరాలు జరుపుకుంటుంటే...గాంధీ మాత్రం కలకత్తాలోని ఒక హరిజనవాడను శుభ్రం చేస్తూ గడపడం విశేషం. దేశ విభజన ప్రతిపాదన, దానికి వ్యతిరేకంగా చెలరేగిన అల్లర్లు, అవి దారితీసిన ఉద్రిక్తతలు, మత ఘర్షణల ఫలితంగా అనూహ్యమైన రీతిలో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. ప్రభుత్వం పరిస్థితిని అదుపు చేయలేని అసహాయ స్థితిలో పడింది. మొత్తం పోలీసు బలగాలు దేశ పశ్చిమ ప్రాంతానికి పంప బడ్డాయి. తూర్పు ప్రాంతంలో కల్లోలాలను అదుపు చేసే భారం గాంధీ పై పడింది. దేశ విభజనతో ముఖ్యంగా పంజాబు, బెంగాలులలో పెద్దఎత్తున సంభవించిన వలసల వల్ల మత కలహాలు, మారణ కాండలు ప్రజ్వరిల్లాయి. 1947లో కాశ్మీరు విషయమై భారత్ - పాకిస్తాన్ యుద్ధం తరువాత ఇంటా, బయటా పరిస్థితి మరింత క్షీణించింది. ముస్లిము లందరినీ పాకిస్తాను పంపాలనీ, కలసి బ్రతకడం అసాధ్యమనీ వాదనలు నాయకుల స్థాయిలోనే వినిపించ సాగాయి. ఈ పరిస్థితి గాంధీకి మింగుడు పడని అంశంగా మారింది. దీనికి తోడు విభజన ఒప్పందం ప్రకారము పాకిస్తానుకు ఇవ్వవలసిని 55 కోట్లు రూపాయలను ఇవ్వడానికి భారత ప్రభుత్వం నిరాకరించింది. ఆ డబ్బు భారతదేశంపై పాకిస్తాన్ యుద్ధం చేస్తే యుద్ధానికి ఉపయోగ పడుతుందని సర్దార్ పటేల్ వంటి నాయకుల అభిప్రాయం. కాని అలా కాకుంటే పాకిస్తాన్ మరింత ఆందోళన చెందుతుందనీ, దేశాల మధ్య విరోధాలు ప్రబలి మత విద్వేషాలు సరిహద్దులు దాటుతాయనీ, అంతర్యుద్ధానికి దారితీస్తుందనీ గాంధీజీ అభిప్రాయం. జనవరి 12, 1948. ఆ రోజు సాయంత్రం తన రోజువారీ ప్రార్థన సమావేశంలో, మరుసటి రోజు ఉదయం నుండి ఆమరణ ఉపవాసం కూర్చుంటానని గాంధీ ప్రకటించారు. 1948 జనవరి 13న మధ్యాహ్నం సుమారు 12 గంటలకు గాంధీజీ రెండు డిమాండ్లతో నిరాహార దీక్షలో కూర్చున్నారు. మొదటి డిమాండ్ పాకిస్తాన్‌కు భారత్ విభజన ఒప్పందంకు సంబంధించిన మిగిలిన రూ.55 కోట్లు ఇవ్వాలి. రెండోది దిల్లీలో ముస్లింలపై జరుగుతున్న దాడులు ఆగాలి. దీనికి ముందు గాంధీ తన రోజువారీ పనులను పూర్తి చేశారు. నెహ్రూ, పటేల్, ఆజాద్‌లతో ఆయన సుదీర్ఘ చర్చలు జరిపారు. కొంతమంది బిర్లా హౌస్ పచ్చిక బయళ్లలో గుమిగూడారు. ‘వైష్ణవ జన్‌తో తేనె కహియే తోపాటు, ఆయనకు ఎంతో ప్రియమైన భజన్లను, శ్లోకాలను పాడారు. తర్వాత ఖురాన్ మరియు గురు గ్రంథ్ సాహిబ్ నుండి శ్లోకాలు పఠించ బడ్డాయి. అలా ఆయన ఢిల్లీలో తన జీవితంలో చివరి ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభించారు. ఎవరెంతగా ప్రాధేయపడినా ఆయన తన దీక్ష మానలేదు. చివరకు భారత ప్రభుత్వం దిగివచ్చి పాకిస్తానుకు 55 కోట్ల డబ్బు ఇవ్వడానికి అంగీకరించింది. 1948 జనవరి 18న ఒక శాంతి కమిటీ ఏర్పాటైంది. ముస్లింలు దిల్లీలోని తమ ఇళ్లలోకి వెళ్లవచ్చని, హిందువులు, సిక్కుల ఆక్రమణ నుంచి మసీదులను విడిపిస్తామని, అక్రమ కబ్జాల నుంచి ముస్లింల ప్రాంతాలను విడిపిస్తామని, ఇళ్ల నుంచి భయపడి వెళ్లిపోయిన ముస్లింలు తిరిగి రావడానికి హిందువుల నుంచి ఎలాంటి అభ్యంతరం ఉండదని ఆ కమిటీ మహాత్మా గాంధీకి హామీ ఇచ్చింది. హిందూ, ముస్లిమ్, సిక్కు వర్గాల నాయకులు సఖ్యంగా ఉండటానికి కట్టుబడి ఉన్నామని ఆయనవద్ద ప్రమాణం కూడా చేశారు. జనవరి 18న మధ్యాహ్నం 12.45కు మౌలానా ఆజాద్ ఇచ్చిన నారింజ



రసం తాగిన మహాత్మా గాంధీ తన నిరాహార దీక్షను విరమించారు. కాని ఈ మొత్తం వ్యవహారంలో గాంధీ పట్ల మతోన్మాదుల ద్వేషం బలపడింది. మత ప్రాతిపదికన పాకిస్తాన్ ప్రత్యేక దేశం ఏర్పాటుకు గాంధీ వ్యతిరేకిస్తున్నారని ముస్లింలు భావించగా, ముస్లింల వేధింపులపై ప్రతీకారం తీర్చుకునేందుకు గాంధీ తమకు అడ్డుపడుతున్నాడని హిందు తీవ్రవాదులు భావించారు. ఈ నేపథ్యంలో గాంధీ హత్యకు దారితీసింది హిందు- ముస్లింల మధ్య నెలకొన్న కలహాలే అనే వాదన బలంగా ఉంది. ఈ క్రమంలోనే నాథూరామ్ గాడ్సే పథకం ప్రకారం 1948 సంవత్సరం జనవరి 30వ తేదీ నాడు బిర్లా మందిర్ ప్రార్థన మందిరం మైదానంలో హత్య చేయడం జరిగిందని స్పష్టమయింది. “గాంధీ సమ్మతితో కాంగ్రెస్‌లోని అగ్రనేతలు అంతా కలిసి దేశాన్ని చీలికలు-పేలికలుగా మార్చారని, దేశవిభజనకు సమ్మతి తెలిపి పెద్ద కుమారుడు వంటి గాంధీ భారత దేశానికి ద్రోహం చేయడం ద్వారా ఆయన తన ధర్మాన్ని నెరవేర్చడంలో ఘోరంగా విఫలం అయ్యాడని, అన్ని అంశాలు పరిగణనలోకి తీసుకున్న తర్వాతనే నేను తుది నిర్ణయానికి వచ్చానని, అందుకే తానే గాంధీని కాల్చి చంపానని” గాడ్సే కోర్టులో వివరించాడు. స్వతంత్ర భారతదేశంలో ఉరితీయబడిన మొదటి వ్యక్తిగా గాంధీని చంపిన నాధురాం వినాయక్ గాడ్సే చరిత్రలో నిలిచిపోయాడు.

## సంపాదకీయం

# ఆనందం కాదు.. ఆలోచనే పని

మెదడన్నది మనకున్నది?అన్నాడు మహాకవి. మనసు గతి ఇంతే అని పాడాడు ఇంకో కవి. మెదడూ మనసూ ఒకటేనని వివరిస్తారు డాక్టర్లు. ఆ చర్చ అలా వుంచితే నాకేమీ సంతోషంగా లేదు. బాలేదు, దిగులుగా వుంది, బరువుగా వుందని వాపోతుంటారు చాలా మంది. ఈ విషయంలోనూ వైద్యశాస్త్రం క్లియర్‌గానే చెబుతున్నది. ముప్పై మూడేళ్ల పాటు న్యూరో సర్జన్‌గా అంటే మెదడు డాక్టర్‌గా పనిచేసిన డా.ప్రశాంత కట్కోలా ఈ విషయమై మాట్లాడుతూ అసలు మెదడు పనే అది కదా అంటున్నారు. మీ మెదడనేది చాలా సంక్లిష్టమైన అవయవం. అది మీ జ్ఞాపకాలనూ ఆవేశాలనూ స్పర్శనూ చలనాలనూ శ్వాసనూ నియంత్రిస్తుంటుంది. ఆకలి, కోరికలూ ఏవైనా సరే దాని ద్వారానే జరుగుతాయి గనక నిస్సందేహంగా అదే మన శరీరంలో అతి ముఖ్యమైన భాగం. అయితే మెదడు కీలక బాధ్యత మిమ్మల్ని ఆనందంగా వుంచడమేం కాదు. మీ మనుగడను కాపాడ్డమే దాని పని. కనుక మనసో మెదడో దిగులుగా వుందని దిగులు పడకుండా వుండాలంటే మీరు మూడు సూత్రాలు అర్థం చేసుకోవాలంటాడాయన. మొదటిది-పొరబాట్లు నేర్చుకోవడంలో భాగంగా జరుగుతుంటాయి తప్ప వాటిని వైఫల్యాలుగా భావించకూడదు. మీరు అభివృద్ధి చెందుతున్నారనే అర్థం చేసుకోవాలి. రెండు-అసంపూర్ణత అనేది శాశ్వతంగా వుంటుంది. మీరు ఒకటి పొందాలంటే ఒకటి కోల్పోతుంటారు. ఈ రాకపోకలలోనే సమతుల్యత వస్తుంది, మూడు-ఏదీ ఎప్పుడూ ఒకేలా వుండదు. మీరు నేర్చుకుంటూ మార్చుకుంటూ వుంటారు. ఇందులో ఏదీ లోపం కాదని గ్రహించాలంటాడు. అసలు అన్ని రకాల అభద్రతలనూ అధిగమించడమెలాగన్నదే మెదడు చెప్పే సందేశం, దాంతో ఆనందం కూడా వస్తుందని సారాంశం. భావం సరైందైతే చాలదు, భాషలో వ్యక్తీకరణ కూడా సక్రమంగా వుండాలి. ఒక మంచి మాట చెప్పడానికి మరో పొరబాటు భావం చేరవేయకూడదు.ఈ మధ్య మెగాస్టార్ చిరంజీవి అలాంటి సమస్యలోనే చిక్కుకుపోయారు. తను వెంకటేష్‌తో కలసి నటించిన తాజా చిత్రం ‘మన శంకర వరప్రసాద్’ విజయోత్సాహంలో మునిగి తేలుతున్నాడాయన. ఈ వేడుకలోనే ఆయన మాట్లాడుతూ అమ్మాయిలు చిత్ర పరిశ్రమలోకి నిస్సంకోచంగా రావాలని, ధైర్యంగా నిలబడాలని ఆహ్వానించారు. ఈ చిత్రానికి ఒక నిర్మాత ఆయన పెద్ద కుమార్తె గనక ఈ ప్రస్తావన వచ్చిందన్నమాట. మంచిదే. గతంలో హీరో కృష్ణ కూతురు లేదా మరో హీరో చెల్లెలు సినిమాల్లోకి వస్తామంటే వారి అభిమానులనే పేరిట గగ్గోలు పెట్టి ఆపేశారు. వచ్చిన వారిపై ఎలాంటి మాటలంటున్నారో మొన్ననే డ్రస్సింగ్ డిబేట్‌లో చూశాం. అలా గాకుండా అగ్ర హీరో అమ్మాయిలను ఆహ్వానించడం ఒకే, అంతటితో ఆగని చిరంజీవి సినిమా రంగంలో క్యాస్టింగ్ కౌచ్ వుంటుందనేది నిజం కాదని కొట్టిపారేశారు. ప్రభుత్వాలు నియమించిన కమిషన్లే నిర్ధారించిన నిజం కదా క్యాస్టింగ్ కౌచ్? కోర్టులు కూడా కొన్నిసార్లు ఆదేశాలు జారీచేశాయి. మీ టూ వంటి ఉద్యమాలు, నినాదాలు పుట్టాయి. ఇవన్నీ చిరంజీవికి తెలియవా? గతంలోనూ ఆయన తన ఇంట్లో ఆడపిల్లలు ఎక్కువని తను లేడీస్ హాస్టల్ వార్డెన్‌లా వుంటానని వ్యాఖ్యానించి నాలుక్కరుచుకున్నారు. అసమానతలు, అత్యాచారాల పురుషాధిక్య సమాజంలో, అందులోనూ రంగుల రంగమైన సినిమా లోకంలో ఈ సమస్యలు సత్యమేనని అందరికీ తెలుసు. అనుభవాలతో సహా ఎందరో అభినేత్రులు చెప్పారు కూడా. ఎవరైనా తప్పుగా ప్రవర్తిస్తే ధైర్యంగా ఎదుర్కొంటూ ముందుకు పొమ్మని చెప్పడం వేరు, అసలు సమస్యే లేదని చెప్పడం వేరు కదా. సహజంగానే చిరంజీవిపై నటీమణులు నిరసన చెప్పాల్సి వచ్చింది. మరి ఏమైనా వివరణో సవరణో ఇస్తారో లేదో చూడాలిక. ఎ.ఆర్.రెహమాన్ అనగానే మనకు ఆస్కార్ తెచ్చిపెట్టిన జయహో గీతం, కొత్త బాణీతో వందేమాతరం స్వర కల్పన గుర్తుకు వస్తాయి. కాశ్మీర్ ఉగ్రవాదం నేపథ్యంలో తీసిన ‘రోజా’ నుంచి వరుసగా గొప్ప చిత్రాలు మదిలో మెదులుతాయి. బ్రిటన్‌లో మకాం వేసి ప్రపంచ సంగీత వేదికపై సగర్వంగా భారత పతాకం ఎగరేస్తున్న సంగీత దిగ్గజం తను. అసలు మన దరిదాపులకు రాని ఆస్కార్లు రెండుసార్లు తెచ్చిపెట్టిన ముద్దుబిడ్డ. అలాంటి అరుదైన అంతర్జాతీయ ప్రతిభాశాలిని కూడా సంఘ పరివార్ మత రాజకీయం వదలిపెట్టడం లేదు. రెహమాన్ ఎక్కడో మాట్లాడుతూ భారత దేశంలో అధికార రాజకీయం మారాక తనకు అవకాశాలు కొంత తగ్గాయనే అభిప్రాయం యథాలాపంగా చెప్పారు. ఇందులో మత కోణం కూడా వుంటే వుండవచ్చన్నారు. దేశంలో పరిస్థితులు గమనిస్తున్న వారెవరికైనా ఈ మాటలు అర్థమవుతాయి. ఒక దశలో తమకు సరైన ఇల్లు అద్దెకు దొరకలేదని షబానా అజ్మీ వంటి నటీమణి చెప్పడం ఎవరికి తెలియదు? కానీ రెహమాన్ ఈ మాట అనడం దేశానికి ద్రోహమైనట్టు విరుచుకు పడ్డారు హిందూత్వ వాదులు. రకరకాల రూపాల్లో దాడి చేశారు. ఎందుకైనా మంచిదని ఆయన కూడా ఒకడుగు తగ్గి తాను ఎవరినీ అనడం లేదనీ, కొన్నిసార్లు తన మాటలు అపార్థం చేసుకోవచ్చని వివరణ కూడా ఇచ్చారు. అయినా ఈ దాడి మాత్రం తగ్గలేదు. రెహమాన్ వివరణ తర్వాత బిజెపి కి సన్నిహితంగా వుండే పరేష్ రావల్ వంటి నటులు సమర్థిస్తూ ప్రకటన చేశారు. కానీ హిందూత్వ ప్రతినిధులు మాత్రం కారాలు, మిరియాలు నూరుతూనే వున్నారు. వారికి తెలిసింది అదొక్కటే మరి. కానీ ఈ దాడి మాత్రం కొనసాగుతూనే వుంది. ఏమంటే రెహమాన్‌ను తప్పు పట్టడం ద్వారా తమ దేశభక్తి నిరూపించుకోవాలని కొందరి హడావుడి. రేపు ఈ పెద్ద మనుషులను కూడా పరివార్ ఏదో ఒక పాయింట్‌పై పట్టి పీడించకపోదు. మనం చూడకపోము! తన జీవితంలో ఎదురైన దాన్ని అతడు చెప్పాడే గాని ఎవరినీ అవమానించలేదు. ‘సర్’ తతంగంలో భాగంగా బెంగాల్‌లో నోబెల్ గ్రహీత అమర్త్యసేన్‌కు నోటీసు ఇవ్వడం కన్నా ఇదేమన్నా ఎక్కువా, ఆలోచిస్తే?

# నర్సాపూర్ లో నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన మెదక్ అదనపు ఎస్పీ మహేందర్







**మెదక్,జనవరి29(సూర్యరేఖ)**ఁనర్సాపూర్ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ నామినేషన్ కేంద్రాన్ని గురువారం మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్.మహేందర్ పరిశీలించారు. నామినేషన్ ప్రక్రియ సజావుగా, శాంతియుతంగా కొనసాగేందుకు తీసుకున్న భద్రతా ఏర్పాట్లను ఆయన స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ... నర్సాపూర్ పట్టణంలో మొత్తం 12వార్డులు,24 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని తెలిపారు.ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఓటు వేయడంతో మంచి ఓటింగ్ శాతం నమోదైందని గుర్తు చేశారు. అలాగే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కూడా ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు.ప్రజలు భయభ్రాంతులకు లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. నామినేషన్ కేంద్రం పరిసరాల్లో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా వాహనాలను దూరంగా పార్క్ చేయాలని సూచించారు.ఎన్నికల అధికారులు, పోలీసుల సూచనలను ప్రజలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.ఎన్నికలు శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా ప్రజలందరూ సహకరించాలని అదనపు ఎస్పీ విజ్ఞప్తి చేశారు.అదనపు ఎస్పీ వెంట నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి,తహసీల్దార్ శ్రీనివాస్,నర్సాపూర్ సీఐ జాన్ రెడ్డి,నర్సాపూర్ ఎసై రంజిత్ రెడ్డి,సిబ్బంది ఉన్నారు.

# శివంపేట్ పోలీస్ స్టేషన్‌ను అకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా అదనపు ఎస్పీ మహేందర్





**మెదక్,జనవరి29(సూర్యరేఖ)**మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ గురువారం శివంపేట్ పోలీస్ స్టేషన్‌ను అకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులకు సంబంధించి సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి,వాటి నమోదు,భద్రతా ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు.అలాగే రికార్డుల నిర్వహణ కేసుల పురోగతి,విధుల నిర్వహణలో ఉన్న పోలీస్ సిబ్బంది పనితీరుపై సమీక్ష నిర్వహించారు.పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించి, శుభ్రత,భద్రతతో పాటు ప్రజలకు అనుకూల వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు. స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని,ఫిర్యాదుల పరిష్కారంలో వేగం పెంచాలని తెలిపారు. చట్టసువ్యవస్థల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం తగదని ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. తనిఖీ అనంతరం సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో శివంపేట్ ఏఎస్ఐ మధుకర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కరం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా

గంజి రఘునాథ్



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి 29(సూర్యరేఖ)** కార్వాన్ డివిజన్ పరిధిలోని కేసరినగర్ లో గత నాలుగు రోజులుగా వీధిలైట్లు రావాటం లేదంటూ ప్రజల వినతి నేపథ్యంలో జిహెచ్ఎంసి అధికారులతో సంప్రదింపులు జరిపి వీద్ది దీపాల మరమ్మత్తు పనులు చేపించడం జరిగిందని భారతీయ జనతా పార్టీ గోల్కొండ జిల్లా కార్యవర్గ సభ్యులు గంజి రఘునాథ్ ఓప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కార్వాన్ డివిజన్ పరిధిలో మురుగు పారుదల,తాగు నీటి సరఫరా,విద్యుత్ దీపాల,ఇతరాత్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటి పరిష్కారం కోసం నిరంతర పాటుపడుతున్నారు. ప్రజా సేవయే తన పరమావధియని,ప్రజా సమస్యల పరిష్కరం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని గంజి రఘునాథ్ పేర్కొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం బస్తీ బాట

కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్



**ఉప్పల్,జనవరి29 (సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్‌లోని కె.ఎల్.రెడ్డినగర్,ఓల్డ్ మల్లాపూర్,ఎస్.వి.నగర్ కాలనీ,ఎస్.వి.నగర్ కాలనీ ఫేజ్3ప్రాంతాలలో గురువారం గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్"బస్తీ బాట"కార్యక్రమం నిర్వహించారు.ఈ పర్యటన సందర్భంగా మల్లాపూర్ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్ ఏ.ఈ సూరజ్,తో కలిసి స్థానికుల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి,ప్రాంతంలోని రోడ్ల సమస్యలు, ఓపెన్ జిమ్స్ ఏర్పాటు,బాక్స్ డ్రెయిన్ పనుల పురోగతి అంశాలపై సమగ్రంగా చర్చించారు. ప్రజల మౌలిక వసతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు నెమలి అనిల్ సూచించారు. మల్లాపూర్ డివిజన్‌లో అభివృద్ధి పనులు వేగవంతం అయ్యేలా నిరంతరం పర్యవేక్షణ చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తూ,మల్లాపూర్ డివిజన్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని నెమలి అనిల్ కుమార్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్వామి వివేకానందనగర్ కాలనీ అధ్యక్షులు నెమలి రవికుమార్,కె.ఎల్.రెడ్డినగర్ ప్రెసిడెంట్ మహేందర్ రెడ్డి,ఫేజ్3పైళ్ల శ్రీనివాస్,మల్లాపూర్ జనరల్ సెక్రటరీ తాంద్ర శ్రీకాంత్ రెడ్డి,వర్క్ ఇన్‌స్పెక్టర్ బిక్షపతి,సీనియర్ నాయకులు మక్తాల బాల్‌రాజ్ గౌడ్, దంతూరి రాజు ఉండం శ్రీనివాస్,కోయలకొండ రాజేష్ ,మొయిన్ భాయ్, లక్ష్మీపతి,సురేష్ గౌడ్,మహేష్,అశోక్,కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా బుకింగ్ యాప్ పై రైతులకు అవగాహన కల్పించాలి..

జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్.



**నారాయణపేట(ధన్వాడ),జనవరి 29(సూర్యరేఖ)** యూరియా బుకింగ్ యాప్ పై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.గురువారం కలెక్టర్ మద్దూరు పట్టణంలోని మన గ్రోమోర్ సెంటర్,కోస్గి పట్టణంలోని పీఏసీఎస్ ను సందర్శించారు. యూరియా బుకింగ్ యాప్ పనితీరును పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులు యూరియా ఎలా బుక్ చేసుకోవాలి,డీలర్లు ఎలా సేల్స్ కన్ఫర్మేషన్ చేయాలి అనే అంశాలపై రైతులు,డీలర్లకు అవగాహన కల్పించారు. యూరియా బుకింగ్ యాప్ ద్వారా రైతులు సులభంగా యూరియా బుక్ చేసుకోవచ్చని,ఎరువుల అమ్మకాల్లో పారదర్శకత తీసుకురావడానికి ఈ విధానం ఎంతో ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. డీలర్లు,ఆగ్రోస్, పీఏసీఎస్ నిర్వాహకులు అందరూ ఆన్ లైన్ ఎరువుల అమ్మకాల విధానంపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని,ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే నారాయణపేట జిల్లా మరియు కోస్గి డివిజన్ పరిధిలో తగినంత యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్,ఏ.డీ.ఏ రామకృష్ణ, డీలర్లు, ఆగ్రోస్,పీఏసీఎస్ ప్రతినిధులు,సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## నాచారంలోని సాయినగర్ కాలనీలో ఐరిస్ ఫ్లోరెట్స్ ప్లేస్కూల్ ప్రారంభం..





**ఉప్పల్,జనవరి29(సూర్యరేఖ)** నాచారం డివిజన్ పరిధిలోని సాయినగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐరిష్ ఫ్లోరేట్స్ ప్లే స్కూల్ ను నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్,ఐరిష్ ఫ్లోరేట్స్ సీఎండీ శిరీష్ తూర్లపాటి,లు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...నాచారం పరిధిలో ఇప్పటివరకు ఉన్న ప్లేస్కూల్స్‌లో ఈ ఐరిస్ ఫ్లోరెట్స్ ప్లేస్కూల్ అత్యంత అధునాతన సదుపాయాలతో,చిన్నారుల సర్వాంగీణ అభివృద్ధికి అవసరమైన అన్ని వసతులతో ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు.చిన్న పిల్లల భద్రత,విద్య,ఆటపాటలకు ప్రాధాన్యత ఇస్తూ ఆధునిక పద్ధతుల్లో ఈస్కూల్‌ను ఏర్పాటు చేయడం హర్షణీయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్లేస్కూల్ నిర్వాహకులు నాగేష్, శిరీషలను కార్పొరేటర్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్లేస్కూల్ సిబ్బంది రవికాంత్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 4చెక్ పోస్టులు ఏర్పాటు..

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**నారాయణపేట(ధన్వాడ) జనవరి29(సూర్యరేఖ)** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నారాయణపేట జిల్లా పరిధిలో మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని భద్రతా చర్యలు చేపట్టామని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీస్ తెలిపారు. ఎన్నికల సందర్భంగా అక్రమ నగదు,మద్యం,ఇతర నిషేధిత వస్తువుల తరలింపును అరికట్టే ఉద్దేశంతో జిల్లాలో మొత్తం 04 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు.

**-రెండు అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టులు..**

కృష్ణ బ్రిడ్జ్ చెక్‌పోస్ట్‌కృష్ణ,జలాల్పూర్ చెక్‌పోస్ట్‌నారాయణపేట
రెండు అంతర్ జిల్లా చెక్‌పోస్టులు.

లాల్కోటామరికల్,సంపల్లికోస్గి పోలీస్ స్టేషన్ పరిధి ఏర్పాటు చేయడం జరిగిందని,అదే విధంగా 08స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని,అవి 04 ఎఫ్ఎస్టి ఫ్లయింగ్ స్కాడ్ టీం,04 ఎస్ఎస్టి స్టాటటిక్ సర్వే లైన్స్ టీంలు ఏర్పాటు చేయడం జరిగిందని,ఇవి ఈ చెక్‌పోస్టుల వద్ద,జిల్లా పరిధిలో ఎన్నికల నిబంధనల మేరకు వాహనాలపై విస్తృత తనిఖీలు నిర్వహించనున్నట్లు ఎస్పీ తెలిపారు.ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అనుమానాస్పదంగా కనిపించే వస్తువులు,నగదు తరలింపుపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు పేర్కొన్నారు.అదేవిధంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పూర్తిగా అమల్లో ఉన్నందున, రాజకీయ పార్టీలు,అభ్యర్థులు ప్రజలు అందరూ ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఎస్పీ డాక్టర్ వినీత్ సూచించారు.ఎన్నికల సమయంలో చట్ట ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా,సజావుగా జరిగేలా జిల్లా ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ ఈ సందర్భంగా కోరారు.

# 33వ వార్డు నాయకుల బీఆర్ఎస్‌లో చేరిక అభివృద్ధి కోసం ముందడుగు పోలు శ్రీనివాస్







**బెల్లంపల్లి,జనవరి29(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని 33వ వార్డుకు చెందిన నాయకులు గురువారం బీఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా 13వ వార్డు బీఆర్ఎస్ ముందడుగు పోలు శ్రీనివాస్ మాట్లాడుతూ...ప్రజా సమస్యల పరిష్కారం పట్టణ అభివృద్ధి దిశగా బీఆర్ఎస్ సరైన వేదికగా అనిపించిందని తెలిపారు.అభివృద్ధి పనులు వేగవంతం కావాలన్న ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు.బీఆర్ఎస్‌తోనే ప్రజలకు న్యాయం జరుగుతుందనే నమ్మకంతో తిరిగి అదే పార్టీలో చేరినట్లు తెలిపారు.ప్రజల సమస్యలను నేరుగా పట్టించుకునే వ్యవస్థ బీఆర్ఎస్‌లో ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ...బెల్లంపల్లి పట్టణ అభివృద్ధికి బీఆర్ఎస్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి పనిచేసే పార్టీ బీఆర్ఎస్ అని పేర్కొన్నారు.అభివృద్ధిని కోరుకునే వారంతా ఏకమవుతూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# జీహెచ్ఎంసీలో విలీనమైన కాలనీలలో సమగ్ర అభివృద్ధి





**ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,జనవరి29(సూర్యరేఖ)** జిహెచ్ఎంసిలో విలీనమైన శివారు మున్సిపాలిటీలోని కాలనీల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ప్రతి కాలనీలో సీసీ రోడ్లు డ్రైనేజీలు మంచినీరు,ఇతర మౌలిక సదుపాయాలను కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టుగా చెప్పారు. కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి గురువారం ఎస్ఎన్ కాలనీ శ్రీశక్తికాలనీలలో విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా పూర్వ పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని ఎస్ఎన్ కాలనీ వాసులు పలు సమస్యలను,చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి రజిత పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తెచ్చారు.సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా జీహెచ్ఎంసీ తరహాలో శివారు ప్రాంతాల్లోనూ అభివృద్ధి పనులను చేపడుతూ దీంతో సమాంతరంగా అభివృద్ధి చేయనున్నట్లుగా తెలిపారు.కార్యక్రమంలో ఎఫ్ఎస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు యెర్ర మల్లేష్,యెర్ర బాల్ రాజ్, సల్ల ప్రభాకర్ రెడ్డి,గజ్జల వెంకట్‌రెడ్డి,యెర్ర సత్య నారాయణ, గణేష్,సతీష్, నాగరాజు,నాగ శ్రీనివాస్ రాంరెడ్డి మహేశ్వర్ రెడ్డి సత్యనారాయణ ప్రదన్,సంతోష్ శ్రీనివాస్ సుదర్శన్‌రెడ్డి శ్రీశక్తినగర్ కాలనీ వాసులు బిక్కు మల్ల రమేష్ గుప్తా, శ్రీనివాస్ రెడ్డి శంకరయ్య నరసింహారెడ్డి, శంకర్, మల్లేష్ డిఆర్.రాజ్,గజాల వెంకట్ రెడ్డి బార్ల కృష్ణ, వెంకటేశ్వర్లు,ప్రతాప్ రెడ్డి,రాంరెడ్డి నారాయణ బాసి రెడ్డి,వినోద్,హరీష్ రెడ్డి,భాష నరేష్, శంకర్, ప్రవీణ్,రాజు,తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ చరిత్ర ఉట్టిపడేలా క్యాలెండర్‌ముద్రించిన బీఆర్ఎస్ నేత పూడూరి జితేందర్ రెడ్డి (ఉప్పల్ పీజేఆర్)





**ఉప్పల్,జనవరి29(సూర్యరేఖ)**క్యాలెండర్ ముద్రణలో ఉప్పల్ బీఆర్ఎస్ నాయకులు పూడూరి జితేందర్ రెడ్డి(ఉప్పల్ పీజేఆర్) వినూత్నంగా ఆలోచించారు. ఉప్పల్‌వాసిగా ఈ ప్రాంతంపై తనకున్న ప్రేమను క్యాలెండర్ రూపంలో ప్రజల ముందుకు తెచ్చారు.ఉప్పల్‌లోని విశేషాలను వివరించేలా క్యాలెండర్‌ను ముద్రించారు. ఉప్పల్‌లోని ఆలయాలు విశేషాలు కట్టడాలు, చరిత్రను వివరించేలా ఉన్న ఈ క్యాలెండర్‌ను గురువారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... బీఆర్ఎస్ నాయకులు జితేందర్ రెడ్డి రూపొందించిన క్యాలెండర్ అనేక విషయాలను ఉప్పల్ గురించి తెలియజేస్తుందని ఉప్పల్ గురించి తెలియని వారికి చక్కగా క్యాలెండర్ ముద్రించడం అభినందనీయమన్నారు. అందరూ నూతన సంవత్సర క్యాలెండర్లు మామూలుగా ముద్రిస్తే జితేందర్ రెడ్డి మాత్రం ఉప్పల్ పై తనకున్న ప్రేమను చాటడానికి ఉప్పల్లోనే ప్రసిద్ధిగాంచిన అన్ని ఆలయాలు కట్టడాల గురించి వివరాలను తెలియజేస్తూ ముద్దించడం అభినందించదగ్గ విషయం అన్నారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు పూడూరి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ. ఉప్పల్ పై తనకున్న ప్రేమను చాటి చెప్పడానికి ఉప్పల్లో ప్రసిద్ధిగాంచిన పురాతన ఆలయాలు కట్టడాల చరిత్రను తెలియజేస్తూ రూపొందించాలని ఆలోచనతోనే క్యాలెండర్ ముద్రించినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం..



**ఉప్పల్,జనవరి29(సూర్యరేఖ)**యాదగిరిగుట్ట మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీత మహేందర్ రెడ్డి నివాసంలో నిర్వహించిన సన్నాహక సమావేశానికి ఆలేరు,యాదగిరి గుట్ట ఇంఛార్జి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తూ,ఎన్నికల్లో విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని సూచించారు.బూత్ స్థాయి నుంచి మున్సిపల్ స్థాయి వరకు బలమైన వ్యూహంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో డీసీసీబీ మాజీ చైర్మెన్ గొంగడి మహేందర్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేయూ ఓపెన్ పీజీ,డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం..




**బెల్లంపల్లి,జనవరి29(సూర్యరేఖ)** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ,పీజీ కళాశాలలో కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య పీజీ,డిగ్రీ కోర్సులలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు.ప్రస్తుత విద్యా సంవత్సరానికి మార్చి25వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఓపెన్ పీజీలో ఎంఏ అన్ని సబ్జెక్టులు,ఎంకామ్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని,అలాగే ఓపెన్ డిగ్రీలో బిఏ,బీకాం బీఎస్సీ కోర్సుల్లో అడ్మిషన్లు ఉన్నాయని తెలిపారు. దూరవిద్య ద్వారా పీజీ లేదా డిగ్రీ చేయాలనుకునే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వివరాలకు 9959269975 నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

## అంబర్ పేట అలీకేఫ్-ఉప్పల్ నల్ల చెరువు వరకు రూ.160 కోట్లతో లింక్ రోడ్ నిర్మాణం..

**జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ-ఆమోదం**
**సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన**
**ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి**



**ఉప్పల్,జనవరి29 (సూర్యరేఖ)**అంబర్ పేట అలీకేఫ్-ఉప్పల్ నల్ల చెరువు వరకు వరంగల్ జాతీయ రహదారికి కలుపుతూ మరో రహదారిని ఏర్పాటు చేయనున్నారు. రూ.160 కోట్ల అంచనా వ్యయంతో పేస్-1కింద పటేల్ నగర్ ఎస్టీపీ, డీమార్ట్ మీదుగా ఉప్పల్ నల్ల చెరువు వరకు ఈ లింక్ రోడ్ నిర్మాణ పనులను చేపట్టనున్నారు.జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలుపగా..రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగింది.భారీ బడ్జెట్ తో ఈ రహదారి ఏర్పాటుకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డికి ఇతర ప్రభుత్వ పెద్దలకు,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.

## బాడీ బిల్డింగ్ స్టెరాయిడ్ ఇంజక్షన్లను అక్రమంగా విక్రయిస్తున్న జిమ్ ట్రైనర్ అరెస్ట్..

**రూ.1.20లక్ష విలువైన సొత్తు స్వాధీనం...**




**నాంపల్లి,హైదరాబాద్,జనవరి29(సూర్యరేఖ)** యువత ప్రాణాలతో చెలగాటమాడుతూ ఎలాంటి వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా అక్రమంగా స్టెరాయిడ్ ఇంజక్షన్లను విక్రయిస్తున్న ఒక వ్యక్తిని హైదరాబాద్ కమిషనర్ టాస్క్ ఫోర్స్ (వెస్ట్ఎ జోన్)బృందం అరెస్ట్ చేసి,నిందితుడి వద్ద నుండి సుమారు రూ.1.20 లక్షల విలువైన ఇంజక్షన్లు,మొబైల్ ఫోన్,ను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా నిందితుడి వివరాలు ఈ విధంగా ఉన్నాయి.జిర్రా నటరాజ్ నగర్,బిలాల్ మసీదు ప్రాంతానికి చెందిన రషీద్ మత్లూబ్ ఖాన్ (40),జిమ్ ట్రైనర్ కొనసాగుతున్నారు. వారి నుంచి 100 బాటిళ్ల మెఫెంటెర్మైన్ సల్ఫేట్ ఇంజక్షన్లు, (ఒక్కొక్కటి 30ఎంజి),ఒక వీవో వై28ఈ మొబైల్ ఫోన్ వాటి మొత్తం మొత్తం విలువ లక్షా ఇరువై వేలు,కేసు వివరాలు వెల్లడిస్తూ..జిమ్ ట్రైనర్,గా పనిచేస్తున్న రషీద్ మత్లూబ్ ఖాన్ సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో బాడీ బిల్డింగ్ చేసే యువతను లక్ష్యంగా చేసుకున్నాడు.కండరాలు త్వరగా పెరగాలని కోరుకునే యువకులకు ఎలాంటి లైసెన్స్ లేదా డాక్టర్ సలహా లేకుండా ఈ ప్రమాదకరమైన స్టెరాయిడ్లను అధిక ధరలకు విక్రయిస్తున్నాడు.నమ్మదగిన సమాచారం మేరకు వెస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు జిర్రా ప్రాంతంలో నిందితుడిని పట్టుకున్నారు.నిందితుడు ఈ ఇంజక్షన్లను గుజరాత్లోని సూరత్ నుండి‘ఇండియా మార్ట్‘ ద్వారా తన భార్య (ఫర్జానా బేగం)పేరుతో కొరియర్ ద్వారా తెప్పించుకుంటున్నట్లు విచారణలో అంగీకరించాడు.ఇవి సాధారణంగా తక్కువ రక్తపోటు చికిత్సకు వాడతారని,కానీ యువత వీటిని బాడీ బిల్డింగ్ కోసం వాడి ప్రాణాంతకమైన గుండె,కాలేయ సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని పోలీసులు తెలిపారు.స్టెరాయిడ్లు కొనుగోలు చేసిన యువకులకు పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చి, నిపుణులైన వైద్యులను సంప్రదించాలని సూచించారు.నిందితుడు రషీద్ మత్లూబ్ ఖాన్ గతంలో కూడా పలు నేరాల్లో నేరస్తుడుగా ఉన్నాడు.అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో (క్రైమ్ నెంబర్ 102/2026) పరారీలో ఉన్నాడు.అబిడ్స్ రోడ్ పోలీస్ స్టేషన్ (క్రైమ్ నెంబర్.256/2024), టప్పాచబుత్రా పోలీస్ స్టేషన్(క్రైమ్ నెంబర్.86/2024)లలో ఇతనిపై కేసులు నమోదై ఉన్నాయన్నారు.ఈ ఆపరేషన్లో టాస్క్ ఫోర్స్ వెస్ట్ జోన్ ఇన్స్పెక్టర్ యదేందర్,ఎస్.ఐ.ఎం.డి.జాహెద్,సిబ్బంది పాల్గొన్నారు.

**ఎవరి సహకారంతో ఏండ్లుగా వ్యాపారం.?**

జిమ్ ట్రైనర్గా పనిచేస్తున్న రషీద్ మత్లూబ్ ఖాన్ కొన్ని సమత్సరాలుగా విక్రయాలు కొనసాగిస్తున్నాడని,ఇతను టప్పాచబుత్రా పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసి కావున వీరి సహకారం ఉండవచ్చని,టప్పాచబుత్రా పోలీస్ స్టేషన్ సిబ్బందిని,పరిసర ప్రాంతాల జిమ్ ట్రైనర్ లను పూర్తి స్థాయిలో విచారణ కొనసాగించాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

# ఉప్పల్ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

**ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం ..**
**కేటీఆర్ నగర్ కాలనీలో విస్తృతంగా పర్యటించిన**
**కార్పొరేటర్ రజితరెడ్డి,ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి**
**అభివృద్ధి పనులతో కాలనీలలో సమస్యల పరిష్కారం..**





**ఉప్పల్,జనవరి29(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని..ఇప్పటికే డివిజన్,లో కోట్లాది రూపాయలు అభివృద్ధి పనులు సాగుతున్నాయని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.గురువారం ఉప్పల్ డివిజన్లోని కేటీఆర్ నగర్ కాలనీలో అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి కాలనీలో పర్యటించి సమస్యలు రజిత పరమేశ్వర్ రెడ్డి తెలుసుకున్నారు.కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఈ సందర్భంగా రజితరెడ్డి,పరమేశ్వర్ రెడ్డి దృష్టికి కాలనీలో ఎదుర్కొంటున్నా ప్రధాన సమస్యలు తీసుకువచ్చారు.కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని రజిత పరమేశ్వర్ రెడ్డిని కోరారు.కాలనీలో సిసిరోడ్డు సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రజిత పరమేశ్వర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.కేటీఆర్ నగర్ కాలనీలో సిసిరోడ్డు సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలను చేపట్టనున్నట్టుగా ఈ సందర్భంగా ఆమె కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.

**ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...**

అభివృద్ధి పనులతో ఉప్పల్ డివిజన్ పరిధిలోని కెటీఆర్ నగర్ కాలనీలలో సమస్యలను పరిష్కరిస్తున్నట్టుగా రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.కాలనీలలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు. పర్యటించిన వారిలో డి.ఈ.వెనీల్ గౌడ్,ఏఈ రాజ్ కుమార్,కేటీఆర్ కాలనీ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, నరసింహా కాంతారావు తిక్కరెడ్డి వళ్ళపు శ్రీకాంత్ యాదవ్,ఉపేందర్ రెడ్డి సందీప్ భాస్కర్,సల్ల ప్రభాకర్ రెడ్డి,నరసింహ ప్రసాద్ జగన్,పవన్, ఎండి నజీర్,హర్ జనార్ధన్ రెడ్డి రాధమ్మ సత్యమ్మ రేణుక,పద్మ,శారద శివకుమార్ బాలు నాగరాజు కాంతారావు లక్ష్మణ నాగరాజు బక్కయ్య మల్లేశు,ఐదారు గౌస్ భాయ్, అయ్యా పవన్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# పేట మున్సిపాలిటీ చైర్మన్ పీఠంపై పార్టీల కన్ను

**అభ్యర్థుల ఎంపికలో తర్జనభర్జన పడుతున్న నాయకత్వం..**

**గెలుపు గుర్రాలె లక్ష్యంగా ఎంపిక..**

**అభ్యర్థుల ఎంపికలు ఆచితూచి వ్యవహరిస్తున్న కాంగ్రెస్,బిజెపి,బీఆర్ఎస్**



**నారాయణపేట(ధన్వాడ),జనవరి29(సూర్యరేఖ)** నారాయణపేట మున్సిపాలిటీ చైర్మన్ పదవి దక్కించుకొని కాషాయ జెండా ఎగురవేయాలని బిజెపి పావులు కదుపుతుండగా అధికార కాంగ్రెస్ పార్టీ సైతం అదే దూకుడుతో చైర్మన్ పీఠం దక్కించుకోవాలని ప్రయత్నాలు ప్రారంభించింది. బీఆర్ఎస్ పార్టీ సైతం మేమున్నాం. నారాయణపేట పీఠం మాదే అన్నట్టుగా ముందుకు వచ్చి పార్టీ అభ్యర్థుల ఎంపికలో తల మునుకలయ్యారు. నారాయణపేట మున్సిపాలిటీలో 24వార్డుల గాను ఇప్పటివరకు ఏ ఒక్క వార్డు కూడా అభ్యర్థులను ఖరారు చేయలేదు.అధికార పార్టీ అభ్యర్థుల ఓటమే లక్ష్యంగా అభ్యర్థులను బిజెపి ఖరారు చేయనున్నట్లు సమాచారం.అధికార పార్టీ ఎత్తులకు పైఎత్తులు వేస్తూ 24వార్డులలో కౌన్సిలర్ అభ్యర్థులను గెలుపు గుర్రాల కోసం పలుమార్లు సర్వేలు నిర్వహించిన చివరి దశలో కూడా అభ్యర్థులను ఆచితూచి ఎంపిక చేస్తున్నట్లు సమాచారం.ఇప్పటివరకు బిజెపి ఆశావాహులు అధినాయకత్వం చుట్టూ ప్రదక్షిణలు చేసిన ఒక్క అభ్యర్థి కూడా హామీ ఇవ్వలేదు. పట్టణంలో బిజెపికి ప్రతి వార్డులోనూ నిర్మాణపరమైనటువంటి ఓట్లు ఉండడంతో రెబల్స్ బెడద లేకుండా అభ్యర్థులను ఖరారు చేయనున్నట్లు తెలుస్తుంది. అధికార కాంగ్రెస్ పార్టీ ఎంఐఎం పార్టీతో పొత్తు పెట్టుకుని మున్సిపాలిటీ చైర్మన్ ను దక్కించుకోవాలని పావులు కలుపుతున్నట్లు తెలుస్తుంది.కాంగ్రెస్ పార్టీ సైతం ఇప్పటివరకు పార్టీ అభ్యర్థులను ప్రకటించకపోవడం..బీఆర్ఎస్ పార్టీ కూడా ఇప్పటికీ పార్టీ అభ్యర్థులను ప్రకటించలేదు. పార్టీ టికెట్ దొరుకుతే సరే లేకుంటే స్వతంత్రంగా పోటీ చేసి రెబల్ రంగంలోకి దిగాలని కొంతమంది యోచిస్తున్నట్లు సమాచారం.ప్రధానంగా కాంగ్రెస్ పార్టీతో పాటు బిజెపి పార్టీలోనూ పార్టీ టికెట్ లభించకపోతే రెబల్ గా పోటీ చేయడానికి కొంతమంది అన్ని సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. దీంతో ప్రధాన పార్టీల్లో రెబల్ బెడద తప్పేటట్టుగా లేదు.దీంతో అభ్యర్థుల ఎంపిక విషయంలో పార్టీ అధినాయకత్వాలు చాలా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు.ప్రస్తుతం నామినేషన్ల పర్వం కొనసాగుతుండడం,పార్టీ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ పూర్తికాలేదు.మున్సిపల్ చైర్మన్ కోసం పలువురు పోటీ పడుతుండడంతో గతంలో లాగా అన్ని పార్టీల కంటే ముందు చైర్ పర్సన్ అభ్యర్థిని ఖరారు చేసిన తర్వాతే అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు అధినాయకత్వం భావిస్తుంది.ప్రతి వార్డు నుండి ఇద్దరు నుండి ముగ్గురు వరకు కౌన్సిలర్ అభ్యర్థులు టికెట్లు ఆశిస్తున్నారు. ప్రధానంగా కాంగ్రెస్ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి నీ ఓడించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. అధికార పార్టీ చైర్మన్ అభ్యర్థికి పోటీగా బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ సతీమణిని బరిలో దింపే ఆలోచనలో అధినాయకత్వం ఆలోచిస్తున్నట్లు సమాచారం.ఏది ఏమైనా నారాయణపేట పీఠాన్ని కైవాసం చేసుకుని కాషాయ జెండాను ఎగరవేయాలని బిజెపి భావిస్తుంది.

# నామినేషన్ల ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

**మద్దూర్,కోస్గి నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్**

**నారాయణపేట(ధన్వాడ),జనవరి29(సూర్యరేఖ)** జిల్లాలోని మున్సిపాలిటీలలో నామినేషన్ల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.రెండో రోజు గురువారం ఆయా మున్సిపాలిటీలలో నామినేషన్లు ఎక్కువ సంఖ్యలో దాఖలు అయ్యే అవకాశం ఉందని, అధికారులు అన్ని ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.గురువారం కలెక్టర్ జిల్లాలోని మద్దూరు,కోస్గి మున్సిపాల్టీలలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా కేంద్రాల్లోని ఆర్వోలకు నామినేషన్ల స్వీకరణ,పరిశీలన ఉపసంహరణ ప్రక్రియలకు సంబంధించి సలహాలు సూచనలు ఇచ్చారు.హెల్ప్ డెస్క్ ద్వారా అభ్యర్థులకు ఉన్న అనుమానాలు సందేహాలను నివృత్తి చేయాలన్నారు. కేంద్రాల్లో నామినేషన్ల పత్రాలను తెలుగుతో పాటు ఇంగ్లీష్ బాషలో ఉన్నవి కూడా అందుబాటులో ఉంచాలన్నారు. అన్ని వార్డుల ఓటరు జాబితాలను ఉంచుకోవాలన్నారు.తొలి రోజు ఎన్ని నామినేషన్లు దాఖలు అయ్యాయని ఆర్వోలను అడిగి తెలుసుకున్నారు.వచ్చిన నామినేషన్లను ఎప్పటికప్పుడు స్కాన్ చేసి టీపోల్ అప్ లోడ్ చేయించాలని కమిషనర్లను ఆదేశించారు.ఫ్రీ స్క్రూటినీ,హెల్ప్ డెస్క్,నోడివ్ సర్టిఫికేట్ సెంటర్ ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయా మున్సిపాలిటీలకు వంద మీటర్ల దూరంలోనే వాహనాలు నిలిపి అభ్యర్థులు వచ్చేలా పోలీసులు భద్రత చర్యలు చేపట్టాలన్నారు. నామినేషన్ వేసే అభ్యర్థి వెంట ఒక ప్రతిపాదకుడు ఒక సాక్షి మొత్తం ముగ్గురికీ మాత్రమే కేంద్రం లోపలికి అనుమతించాలని కమిషనర్లకు సూచించారు.కోస్గి మున్సిపాలిటీపై అంతస్తు భవనంలో భద్ర పరిచిన బ్యాలెట్ పత్రాలు,బ్యాలెట్ బాక్సులు,పోలింగ్ నిర్వహణకు అవసరమైన అన్ని రకాల పత్రాలను కలెక్టర్ పరిశీలించారు.కోస్గిలో స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్,ల వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీల కమిషనర్లు శ్రీకాంత్,నాగరాజు మేనేజర్లు ఇంజనీర్లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



## నాంపల్లి అగ్నిప్రమాదాన్ని సీరియస్ గా తీసుకున్న హైడ్రా స్టాండర్డ్ ఫర్నిచర్ షాపు సీజ్..



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి29(సూర్యరేఖ)** నాంపల్లిలోని బచ్చాస్ ఫర్నిచర్ షాపులో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదాన్ని హైడ్రా సీరియస్ గా తీసుకుంది.నాంపల్లిలోని బచ్చాస్ ఫర్నిచర్ షాపులో జరిగిన అగ్నిప్రమాదంలో ఇద్దరు పిల్లలు సహా ఐదుగురు మరణించిన ఈ ఘటనపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ సీరియస్ అయ్యారు.హైడ్రా కమిషనర్ రంగనాథ్, జీహెచ్ఎంసీ,ఫైర్ సిబ్బందితో కలిసి గురువారం నాంపల్లిలో పలు ఫర్నిచర్ షాపులను తనిఖీలు నిర్వహించి,నిబంధనలకు విరుద్ధంగా ఉన్న స్టాండర్డ్ ఫర్నిచర్ షాపును సీజ్ చేశారు.ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ... భద్రతా నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు ఫైర్ సేఫ్టీ ఉల్లంఘనల వీడియోలు,ఫోటోలను హైడ్రా కంట్రోల్ రూమ్ కు పంపాలని విజ్ఞప్తిచేస్తూ, కంట్రోల్ రూమ్ నంబర్ 9000113667 తెలియచేశారు.

## ఇంద్రనగర్ సీసీ రోడ్ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు



**ఉప్పల్,జనవరి29(సూర్యరేఖ)** రామంతపూర్ డివిజన్ పరిధిలోని ఇంద్రనగర్, వివింహెచ్ స్కూల్ లైన్‌లో కొనసాగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం కార్పొరేటర్ బండారు శ్రీవాణివెంకటరావు అధికారులతో కలిసి పరిశీలించారు.పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...రామంతపూర్ డివిజన్‌ను అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ.ఈ. శ్వేత,హెచ్ఎండబ్ల్యూఎస్ సూపర్వైజర్ జంగయ్య, మహేందర్, బీజేపీ నాయకులు కొండ కృష్ణమూర్తి, సంకూరి కుమారస్వామి శీలం సోమశేఖర్ మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి అభ్యర్థులకు సహాయ సహకారాలు అందించాలి..






**బెల్లంపల్లి,జనవరి29(సూర్యరేఖ )**బెల్లంపల్లి,మున్సిపాలిటీలో జరుగనున్న 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య అధికారులకు సూచించారు.గురువారం బెల్లంపల్లి మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా అక్కడ విధులు నిర్వహిస్తున్న ఎన్నికల అధికారులు,మున్సిపల్ సిబ్బందితో అదనపు కలెక్టర్ చంద్రయ్య మాట్లాడారు. నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియపై అభ్యర్థులకు ఉన్న అనుమానాలను వెంటనే నివృత్తి చేయాలని ఫారాల స్వీకరణ,పత్రాల పరిశీలనలో స్పష్టత ఉండేలా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకత,క్రమశిక్షణ చాలా ముఖ్యమని పేర్కొంటూ అభ్యర్థులకు సహాయ సహకారాలు అందించడం ద్వారా నామినేషన్ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి,ఎన్నికల విభాగ అధికారులు,మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# బాల బాలికలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు

## సిడబ్ల్యూసీ చైర్ పర్సన్ అశోక్ శ్యామల




**నారాయణపేట(ధన్వాడ),జనవరి29 (సూర్యరేఖ)** ఆపరేషన్ స్మైల్ లో భాగంగా స్మైల్ టీం పోలీస్ డిపార్ట్మెంట్, చైల్డ్ లైన్,డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్, మరియు స్వచ్ఛంద సేవ సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్లలో కృష్ణ మండలంలోని వివిధ ఇటుక బట్టీల నుండి మహారాష్ట్ర,ఒడిస్సా అసలు చెందిన ముగ్గురు పిల్లల్ని రెస్క్యూచేసి,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ((ట్రెడిషనల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ బ్రాంచ్ )ముందు పోలీసు వాళ్ళు హాజరు పరచడం జరిగింది.ఆ పిల్లల్ని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వారు వారి తల్లిదండ్రులకు మరియు ఇటుక బట్టి ఓనర్లకు కౌన్సిలింగ్ చేసి పిల్లలని వదిలిపెట్టాలని ఆదేశాలు ఇచ్చారు.ఆపరేషన్ స్మైల్ ప్రతి సంవత్సరం జనవరి నెలలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు తప్పిపోయిన పిల్లల కోసం వివిధ రాష్ట్రాల నుండి వచ్చి పనిలో ఉన్న రక్షించాలని ముఖ్య ఉద్దేశంతో. అత్యంత ప్రాధాన్య అంశంగా తీసుకొని ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుంది. ఇప్పటివరకు నారాయణపేట జిల్లాలో 70మంది పిల్లల ఇటుక బట్టీలలో,వివిధ బైక్ షాప్,లలో,ఇతర పని ప్రదేశాల నుండి పోలీస్ డిపార్ట్మెంట్ గుర్తించడం జరిగింది.పునరావాసం కోసం సిడబ్ల్యూసీ వారు, జిల్లా బాలల సంరక్షణ విభాగానికి ఆదేశాలు చేయడం జరిగింది. ముఖ్యంగా నారాయణపేట జిల్లాకు ఒడిస్సా మహారాష్ట్ర,జార్ఖండ మరియు గద్వాల్ జిల్లా నుండి ఎక్కువ వలస వచ్చి పిల్లలు పని చేస్తున్నట్టు చైర్ పర్సన్ తెలియజేశారు. సిడబ్ల్యూసి చైర్ పర్సన్ మాట్లాడుతూ...జిల్లాలో పిల్లలను పనికి పెట్టుకుంటే వారి పైన చైల్డ్ అండ్ అడలిసేంట్ లేబర్ చట్టం( ప్రొవిషన్ అండ్ రెగ్యులేషన్ యాక్ట్ ) 2016 ప్రకారం,రెండు సంవత్సరాలు కఠినమైన శిక్ష పడుతుందని తెలియజేశారు.అలాగే చట్ట ప్రకారం పైన కూడా విధించబడుతుందని తెలియజేశారు.జిల్లాలో ఎక్కడైనా పిల్లలు పని చేస్తుంటే 1098చైల్డ్ లైన్ కీ సమాచారం అందించాలని తెలియజేశారు సమాచారం అందిన వెంటనే 2 గంటల్లోపు వస్తామన్నారు.నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ప్రజా ప్రతినిధులు కూడా సహకరించాలని కోరారు.

## గ్రామంలో పరిసరాల పరిశు భ్రతకు సహకరించాలి..

గ్రామ సర్పంచ్ కనకరాజు



**నిజాంపేట,జనవరి29(సూర్యరేఖ)** మండల పరిధిలోని రజాక్ పల్లి గ్రామంలోని ప్రజలు పరిస రాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని గ్రామ సర్పంచ్ వొజ్జ కనకరాజు అన్నారు.గ్రామంలో పారిశుద్ధ పనులు కొనసాగుతున్నాయని,గ్రామంలోని ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ఇంటి ముందు చెట్ల మొక్కలు నాటాలన్నారు.గ్రామ అభివృద్ధి చెందితేనే ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉంటారు.కావున గ్రామస్తులు గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రశాంత్ గౌడ్,తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్రగాయాలు..



**నిజాంపేట,జనవరి29(సూర్యరేఖ)** మండల పరిధిలోని కల్వకుంటలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బచ్చురాజుపల్లి గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు నరేష్ మహంకాళి,కి తీవ్ర గాయాలయ్యాయి.కల్వకుంట నుంచి బచ్చురాజుపల్లికి వెళ్తుండగా ఆయన బైక్ పై వెళుతుండగా అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. ఇది గమనించిన స్థానికులు వెంటనే స్పందించి బాధితుడిని చికిత్స నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగా ఉన్నది.

# అడ్లూర్ ఎల్లారెడ్డి లో అండర్ 16 సీఎం అథ్లెటిక్స్ క్రీడలు



**సదాశివనగర్,జనవరి29(సూర్య రేఖ)**సీఎం కప్ సదాశివనగర్ మండల స్థాయి క్రీడలు అండర్ 16,20 సీఎం కప్ సదాశివనగర్ మండల స్థాయి కోకో మరియు అథ్లెటిక్ క్రీడలు జడ్పిహెచ్ఎస్ అడ్లూరు ఎల్లారెడ్డి పాఠశాలలో నిర్వహించారు.ఇట్టి క్రీడలను స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుబ్బాక శేఖర్ సార్,గ్రామ సర్పంచ్ ఎడ్ల నరసింహులు,ఉపసర్పంచ్ పయ్యావుల గంగాధర్, వార్డ్ సభ్యులు ప్రారంభించారు.ఇట్టి క్రీడ క్రీడలు స్థానిక పిడి సురేష్ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడలు నిర్వహించారు పాఠశాల ఉపాధ్యాయులు వివిధ గ్రామాల క్రీడాకా రులు గ్రామస్తులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఇట్టి క్రీడలలో మండలంలోని ఆరు క్లస్టర్ల ఆరు క్లస్టర్ల పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.చివరగా ఫైన ల్ గేమ్‌లో గర్ల్స్ విభాగంలో ఖోఖో లో ధర్మారావు పేట్ వర్సెస్ ఉత్తనూర్ పోటీలో ఫస్ట్ ప్రైజ్ ధర్మారావుపేట్ టు గ్రామస్తులకు మరియు సెకండ్ ప్రైజ్ ఉత్తునూరు గ్రామానికి గెలుచుకున్నారు బాలుర ఖోఖో పోటీలో సదాశివనగర్ వర్సెస్ ఉత్తనూర్ క్రీడాకారులు క్రీడాకారులు పోటీపడ్డారు ఫస్ట్ ప్రైజ్ ఉత్తనూర్ గ్రామానికి సెకండ్ ప్రైజ్ సదాశివ నగర్ గ్రామం గెలుచుకున్నారు. అంతేకాకుండా మరి అండర్ 16అండర్ 16అండ్ 20బాయ్స్ అండ్ గర్ల్స్ షార్ట్ పుట్ మరి అండర్ 16అండ్ 20బాయ్స్ అండ్ గర్ల్స్ రన్నింగ్ అండర్ మీటర్100 మీటర్లు 600 మీటర్లు పోటీలు నిర్వహించారు.బాలికలు బాలురు పాల్గొని విజ యాన్ని సాధించారు.జెడ్పిహెచ్ఎస్ సదాశివనగర్, హనుమంత్ రెడ్డి,జెడ్పిహెచ్ఎస్ ధర్మారావుపేట్ శ్రీనివాస్ ఏ.సురేష్ జెడ్పిహెచ్ఎస్ అడ్లూర్ ఎల్లారె డ్డి మహేష్,ఉత్తనూర్ ఆస్మాభార్గవి, ఎంజిబిటి కుప్రియా ఈ వ్యాయామ ఉపాధ్యాయులు ఈ క్రీడల్లో పాల్గొన్నారు

## రాబోయే గ్రేటర్ ఎన్నికలలో రాజేంద్రనగర్ డివిజన్ ఎస్సీ రిజర్వ్ అయితే తన కుమారుడు పి.మనోహర్,కు అవకాశం కల్పించాలి





మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పి.జీవన్ దాస్,పి.మనోహర్

**రాజేంద్రనగర్,జనవరి29(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ డివిజన్ నుంచి అవకాశం వస్తే తన కుమారునికి సీటు ఇవ్వాలని శివరాంపల్లికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పి.జీవన్ దాస్ కోరారు.ఇదే విషయాన్ని గురువారం మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పి.కార్తీక్ రెడ్డి,లను మర్యాదపూర్వకంగా కలసి విజ్ఞప్తి చేశారు. అనంతరం పి.జీవన్ దాస్ మాట్లాడుతూ... మాజీ హోంశాఖ మంత్రి దివంగత పి.ఇంద్రారెడ్డి చేవెళ్ల ఎమ్మెల్యేగా ఉన్నప్పటి నుంచి ఆయన వెంట రాజకీయాలలో ఉన్నామన్నారు.ఆ నాటి నుంచి ఈ నాటి వరకు ఇంద్రన్న కుటుంబం వెంటే ఉంటున్నామని గుర్తు చేశారు.వచ్చే గ్రేటర్ ఎన్నికలలో రాజేంద్రనగర్ డివిజన్ ఎస్సీలకు కేటాయిస్తే తన కుమారుడు పి.మనోహర్,కు అవకాశం కల్పించాలని వారిని కలసి కోరడం జరిగిందన్నారు.సబితా ఇంద్రారెడ్డి,పి.కార్తీక్ రెడ్డి,లను కలసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు పి.జీవన్ దాస్,మనోహర్,సదాల శ్రీనివాస్ రెడ్డి, బద్దం శ్రీకాంత్ రెడ్డి,పి.పవన్,నాగని అనంద్, ప్రమోద్,లు ఉన్నారు.

## కాసిపేట గని అధికారికి సన్మానం..



**బెల్లంపల్లి,జనవరి29(సూర్యరేఖ)** కాసిపేట గనిలో పనిచేస్తున్న డిప్యూటీ మేనేజర్ వెంకటేష్ 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సింగరేణి స్థాయి ఉత్తమ అధికారిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కాసిపేట గనిపై ఉద్యోగులు,కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.కాసిపేట గని విస్తరణ,సాండ్ స్టోవ్వింగ్,1ఏ టన్నల్‌లో కొత్తగా మ్యాన్ రైడింగ్ ఏర్పాటు,గని ఉత్పత్తి పెంపులో అత్యధిక కృషి చేసినందుకు వెంకటేష్‌కు ఉత్తమ అవార్డు లభించింది.అవార్డు అందుకున్న వెంకటేష్‌ను ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్,పిట్ సెక్రటరీ మీనుగు లక్ష్మినారాయణ పూలమాల,శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ సెంట్రల్ కమిటీ ప్రచార కార్యదర్శి బన్న లక్ష్మన్ దాస్,కన్నయ్య, టీబిజిక్స్ బైరి శంకర్,రమేష్,పిట్ కమిటీ సభ్యులు, సేఫ్టీకమిటీ సభ్యులు,అన్ని విభాగాల ఉద్యోగులు పాల్గొని వెంకటేష్,ను అభినందించారు.కార్యక్రమం అనంతరం ఏజెంట్ రాంబాబు మేనేజర్ సతీష్,రక్షణ అధికారి నిఖిల్,అండర్ మేనేజర్లు, సంక్షేమ అధికారి మీర్జా,సర్వేయర్ ప్రభాకర్,ఖాన్ కూడా సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ...తమ కృషితో పనులు త్వరగా పూర్తి అయ్యాయని,ఇది అందరి సహకారంతో సాధ్యమైందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజేందర్,సంతోష్,పిట్టల శివ, శ్రీకాంత్,రాజన్,అబ్దుల్ రంజిత్,అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై పారుతున్న డ్రైనేజీ నీళ్లు..



**మేడ్చల్,జనవరి29(సూర్యరేఖ)**జీహెచ్ఎంసీ పరిధిలోని కిష్టాపూర్ పూడూర్ సర్కిల్ పరిధిలోని కిష్టాపూర్ లో గల ప్రధాన రహదారిపై డ్రైనేజీ నీరు పొంగి పొర్లుతుందని మేడ్చల్ మున్సిపల్ 4వ వార్డు మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్ తెలిపారు. జీహెచ్ఎంసీ అధికారులు,సిబ్బంది వైఫల్యం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని ఆయన తెలిపారు.జీహెచ్ఎంసీ అధికారులు పట్టించు కొని సమస్యలు పరిష్కరించాలని కోరారు. డ్రైనేజీ నీరు పొంగి పొర్లడంతో రోడ్లపైకి నీరు చేరి దుర్వాసన వెదజల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైన్నేజీలు క్లీన్ చేసే జెట్ మిషన్ పాడైపోవడం వల్లే ఈ సమస్య తలెత్తిందన్నారు.దీని వల్ల ప్రజలు రోగాల భారిన పడే ప్రమాదం ఉందన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు..



**మేడ్చల్,జనవరి29(సూర్యరేఖ)** ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని సోమారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కరుణకర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ వెంకటేష్, సి.ఎచ్.రమేష్,మాజీ వార్డ్ సభ్యులు కృష్ణ,మాజీ ఉప సర్పంచ్ బలరాం,చంద్ర శేఖర్,అశోక్, బీజేపీ పార్టీ,బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్ చీర్ల యాదగిరి ముదిరాజ్,యాదగిరి బాలేష్,శ్రీనివాస్ తదితరులు మాజీమంత్రి,ఎమ్మెల్యే మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.వీరందరికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మహేందర్ రెడ్డి,మాజీ గ్రంథాలయ చైర్మన్ భాస్కర్ యాదవ్,పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి,దయానంద్ యాదవ్,సుదర్శన్, రఘుపతిరెడ్డి,నవీన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం..



**నిజాంపేట,జనవరి29(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో సీఎంకు మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం కానున్నాయని ఎంపీడీవో రాజిరెడ్డి ఓప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి సీఎం కప్ క్రీడలో భాగంగా రెండో సెక్టర్ మండల స్థాయి క్రీడా పోటీలు కబడ్డీ,కోకో,వాలీబాల్, క్రీడలను నేటి నుండి రెండు రోజులపాటు కొనసాగుతాయన్నారు.వీటిలో గెలుపొందిన విజేతలను జిల్లా స్థాయి పోటీలో పాల్గొంటారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం మంచి క్రీడాకారులను వెలికి తీయాలని ఉద్దేశంతో ఈ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమాన్ని మండల ప్రజా ప్రతినిధులు నాయకులు విజయవంతం చేయాలని కోరారు.

# తండాలను అభివృద్ధి చేసిన ఘనత కెసిఆర్ కే దక్కుతుంది







**ఎమ్మెల్యే చామకుర మల్లారెడ్డి**

**మేడ్చల్,జనవరి29(సూర్యరేఖ)**ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని రాజ బొల్లారం, రాజ బొల్లారం తాండలో గురువారం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి అయిన కూడా అక్కడి సమస్యలు ఎక్కడే ఉన్నాయని తీవ్ర విమర్శలు చేశారు.తాండలను గ్రామ పంచాయితీలుగా చేసిన ఘనత మాజీ సిఎం కెసిఆర్ కే దక్కుతుందన్నారు.బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజారితో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకట్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు చామకూర మహేందర్ రెడ్డి,మేడ్చల్ జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ భాస్కర్ యాదవ్ మేడ్చల్ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు దయానంద్ యాదవ్,ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రాజమల్లారెడ్డి మద్దుల శ్రీనివాస్ రెడ్డి,సురేష్ రెడ్డి,అకిటి నవీన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను పరిష్కరించాలని జోనల్ కమిషనర్ కు వినతి

**బహుజన ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుట్టంపల్లీ శామల్ రాజ్**

**రాజేంద్రనగర్,జనవరి29(సూర్యరేఖ)**రాజేంద్రనగర్ జోనల్ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి బహుజన ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుట్టంపల్లీ శామల్ రాజ్ అన్నారు.గురువారం కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆయన సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా ప్రజల సాధారణ సమస్యలను విన్నవించడంతో జోనల్ కమిషనర్ కు వివరించడంతో ఆయన సావధానంగా విన్నారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు దళారుల ప్రమేయం లేకుండా రాజకీయ జోక్యానికి తావు లేకుండా అర్హులైన పేదలకు అందేలా చూడాలన్నారు.ఇదివరకు దళిత బంధు పథకం అనర్హులే తన్నుకు పోయారని వినికిడి.స్వార్థపర రాజకీయాలే ఇందుకు కారణము అన్న అనుమానం కలుగుతుందని కావున విచారణ జరిపి వీలైతే తిరిగి స్వాధీనం చేసుకొని అరులైన వారికి అందించాలన్నారు. ప్రభుత్వ ఇల్లు కేటాయింపులో కూడా అవకతవకలు జరిగినట్టు జనం మాటని కావున అర్హులైన వారికి అందేలా చూడాలన్నారు. చాలీ చాలని వేతనాలతో రోడ్లు మురికి కాలువలు శుభ్రం చేస్తూ జీవనం సాగించే పారిశుద్ధ కార్మికుల మీద ఇతర సామాజిక వర్గానికి చెందిన వాళ్ళు నాయకులుగా చలమని అవుతూ ఏమైనా ప్రయోజనం పొందుతున్నట్లయితే అది సహించరానిదన్నారు. ఈ విషయమై ఆరాతీసి అలాంటి వాళ్ల జోక్యం లేకుండా కార్మికులకు ప్రభుత్వపరంగా రావాల్సిన బెనిఫిట్స్ జీఓలు అమలు అయ్యేలా చూడాలన్నారు.



నాయకుల జోక్యం అవసరం లేనివిధంగా కార్మికులతో సమావేశాలు జరిపి వారిని చైతన్యం వంతం కలిగించితే బాగుంటుందేమో అనే అభిప్రాయపడుతున్నారని వివరించారు.పేదల బాగు కోసం ఎవరైనా స్వచ్ఛందంగా కృషి చేస్తే ఓర్వలేని అభివృద్ధి నిరోధక శక్తులు పనులు కాకుండా ఇబ్బందులు గురి చేసే అవకాశం లేకపోలేదు అలాంటిదేమీ జరగనివ్వరన్న ఆశా భావాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రజాధనాన్ని ప్రజల అభివృద్ధి కోసమే వినియోగించేల చూడాలన్నారు.పేదల ఉపాధికి,పేదరికం నుండి విముక్తి కలిగే పనులకే తప్ప ఏవో భవనాలు వంటి వాటికి ఖర్చు కాకుండా చూడాలన్నారు. జరగనున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో రాజకీయ పెట్టుబడిదారులు ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే ఓటుకు డబ్బు (నోట్లు) మద్యం పంపిణీ వంటివి జరగకుండా ప్రత్యేక దృష్టి సారించి ఎవరైనా అలాంటివి పంచి ప్రలోభాలకు గురి చేసినట్లయితే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని కోరామన్నారు.ఈ మేరకు కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# భారత రాష్ట్ర సమితి బలోపేతానికి కృషి

**హైదర్ గూడ డివిజన్ బీఆర్ఎస్ నూతన అధ్యక్షుడిగా నరేందర్ రావును ఘనంగా సన్మానించిన పార్టీ నాయకులు,కార్యకర్తలు**

**రాజేంద్రనగర్,జనవరి29(సూర్యరేఖ)**భారత రాష్ట్ర సమితి పార్టీ బలోపేతానికి హైదర్ గూడ డివిజన్ నూతన అధ్యక్షులు నరేందర్ రావు కృషి చేస్తారని సీనియర్ నాయకులు కోలన్ సుభాష్ రెడ్డి అన్నారు.బీఆర్ఎస్ హైదర్ గూడ డివిజన్ నూతన అధ్యక్షులు నరేందర్ రావు నియమితులు కావడంతో గురువారం పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కోలన్ సుభాష్ రెడ్డి మాట్లాడుతూ. హైదర్ గూడ డివిజన్‌లో ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ తరపున మరింత దగ్గరై పార్టీ బలోపేతంపై దృష్టి సారించడం జరుగుతుందన్నారు.అనంతరం నూతన అధ్యక్షులు నరేందర్ రావు మాట్లాడుతూ. ప్రజల సమస్యల పరిష్కారానికి పార్టీ తరపున నిరంతరం శ్రమించడం జరుగుతుందన్నారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తన దృష్టికి తీసుకువస్తే పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. డివిజన్ లో పార్టీ పటిష్టత కోసం అహర్నిశల కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యనాయకుల ఆదేశానుసారం నడుచుకుంటూ పార్టీ బలోపేతం చేస్తానని తెలిపారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,రాజేంద్రనగర్ పార్టీ ఇంచార్జ్ పి.కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో రాబోయే రోజులు హైదర్ గూడ డివిజన్లో బీఆర్ఎస్ పార్టీ



జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరితమైన వాగ్దానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగడతామని తెలిపారు. రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో హైదర్ గూడ డివిజన్ లో బీఆర్ఎస్ జెండా ఎగురవేయడం జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీవి మోస పూరిత వాగ్దానాలు చేశారన్నారు. అబద్దాలు, మోసాలకు కేరాఫ్ కాంగ్రెస్ పార్టీ అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటం చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని ఇబ్బందులు పెట్టినా నిరుపేదలకు అండగా ఉండి ఉద్యమిస్తామన్నారు. ఎన్నికల సమయంలో దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక మర్చిపోవడం కాంగ్రెస్ పార్టీకి పరిపాటిగా మారిందని మండిపడ్డారు. 420హామీలు,ఆరు గ్యారెంటీలు ఇచ్చి,100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి 22 నెలలు గడుస్తున్నా వాటి ఊసే ఎత్తడం లేదని దుయ్యబట్టారు. వృద్ధులు వితంతువులు,బీడీ కార్మికులు దివ్యాంగులకు డబుల్ పెన్షన్లు,ఆడబిడ్డల వివాహానికి తులంబంగారం పాఠశాలలు కళాశాలలకు వెళ్లే ఆడపిల్లలకు సైకిళ్లు,స్కూటీలు,రైతులకు రుణమాఫీ నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ విద్యా భరోసా,ఉచిత కరెంట్,గ్యాస్ వంటి పథకాల్లో ఏ ఒక్కటీ సక్రమంగా అమలు చేయలేదన్నారు ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం,రూ.5 లక్షలు ఇస్తామని నమ్మించి మోసం చేశారన్నారు.రాజీవ్ యువ కిరణాల పేరుతో నాలుగుసార్లు దర ఖాస్తులు తీసుకుని,ఇప్పుడు వాటి ఊసెత్తడం లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ మోసాలతో విసిగి పోయిన ప్రజలు తిరిగి కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని,అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి రాబోవు ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీరామ్ రెడ్డి,రావుల జగ్గయ్య రాము యాదవ్ నరసింహ ఆనంద్ రాజ్ శంకర్ వరప్రసాద్ అజయ్ కుమార్,శ్రీకాంత్ విజయ్ సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఆహ్వానం..



**నాంపల్లి,హైదరాబాద్, జనవరి 29 (సూర్యరేఖ)** ఫిబ్రవరి 1న జరుగనున్న శ్రీభ్రమరాంబిక సహిత శ్రీమల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిధిగా రావలసిందిగా కోరుతూ భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ సీనియర్ నాయకులు,ఆలయ ధర్మకర్త కడెంగారి శేఖర్ రెడ్డి పార్టీ నాయకుల బృందం,తో మర్యాద పూర్వకంగా కలసి ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కడెంగారి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ...పఠాన్ చెరువు పెద్దకంజెర్లలోని ప్రముఖక్షేత్రం శ్రీభ్రమరాంబిక సహిత శ్రీమల్లికార్జున స్వామి(శ్రీగుండుమల్లన్నస్వామి లగ్నం)కళ్యాణ మహోత్సవం1వ తేదీ ఫిబ్రవరి 2026 ఆదివారం ఆలయ ప్రాంగణంలోని మధ్యాహ్నం12.గం.ల నుండి సా.5.గం.ల వరకు కళ్యాణ మహోత్సవం అంగరంగ అత్యంత వైభవంగా జరిపించడం జరుగుతోందని దేవాలయ ధర్మకర్త కడెంగారి శేఖర్ రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీభ్రమరాంబిక సహిత శ్రీమల్లికార్జున(శ్రీ గుండు మల్లన్నస్వామి లగ్నం) కళ్యాణ మహోత్సవమునకు కేటీఆర్ ను కుటుంబం సమేతంగా విచ్చేసి శ్రీస్వామివారిని సేవించి,తీర్థ ప్రసాదములను స్వీకరించ వలసిందిగా కోరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు శేఖర్ యాదవ్, కోడూరి శ్రీధర్ సాగర్,తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు మున్సిపాలిలో రెండో రోజు నామినేషన్ల పర్వం..



**ఖమ్మం,జనవరి29(సూర్యరేఖ)** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో ఎంపీడీవో కార్యాలయం శ్రీశక్తి భవనలో మరియు రైతు వేదికలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్లు రెండో రోజు హోరాహోరీగా బీఆర్ఎస్,స్వతంత్ర,కాంగ్రెస్ పార్టీ బీజేపీ,అభ్యర్థులు1నుండి 20వార్డుల వారిగా మొత్తం 76 నామినేషన్లు దాఖలైనట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు,పోలీస్ సిబ్బంది ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## నాచారంలో దోమల సమస్యను వెంటనే పరిష్కరించాలి..

**పోతగాని గోపాల్ గౌడ్**



**ఉప్పల్,జనవరి29(సూర్యరేఖ)** నాచారం డివిజన్ పరిధిలో గాలి కంటే దోమలు విస్తృతంగా విహారిస్తున్నాయని,స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే నాదుడు లేడని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.పదవులకోసం దండాలు పెట్టి దోమలను పూర్తిగా నిర్మూలిస్తామని, అధికారం వచ్చిన తరువాత ఇచ్చినమాటను తప్పి ప్రజాసమస్యలను గాలికి వదిలేశారన్నారు. శంకుస్థాపనులు, ప్రారంభోత్సవాలు చేసుకుంటున్న ప్రజాప్రతినిధులు కళ్ళు తెరిచి జిహెచ్ఎంసి అధికారులు ప్రజా సనస్యలు,దోమల సమస్యను వెంటనే పరిష్కరించాలని,ఎదో ఒకపూట గడపడం కోసం ఫాగ్ మిషన్లు తెప్పించి ప్రజలను ఏమర్చకుండా శాశ్వత పరిష్కారం చూపాలని తెలిపారు.గుర్రపు దెక్కను వెంటనే తొలగించాలని, లేకుంటే బిజెపి పార్టీ ప్రజల పక్షాన నిలబడుతుందని, వారి సమస్యలకోసం ఎంతదూరమైన వెళ్ళటానికి సిద్ధంగా ఉందని గోపాల్ గౌడ్ హెచ్చరించారు.

## రాజేంద్రనగర్ లో సమ్మక్క సారాలమ్మ ఎదుర్కోలు పూజలు..



**రాజేంద్రనగర్,జనవరి29(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ మానన హిల్స్ ఏవీఎస్ రెడ్డికాలనీ సమీపంలోని సమ్మక్క సారాలమ్మ దేవాలయాల వద్ద గురువారం అమ్మవార్లకు ఎదుర్కోలు పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఆలయ నిర్వాహకులు నీరుడు శ్రీరాములు ముదిరాజ్, పూజారి చంద్రకుమార్,ల ఆధ్వర్యంలో ఈ పూజలు జరిగాయి.రాజేంద్రనగర్ నియోజకవర్గంతో పాటు నగరం నుంచి అనేక మంది భక్తులు సమ్మక్క సారాలమ్మ ఎదుర్కోలు పూజలలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఎదుర్కోలు పూజల సందర్భంగా పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో మానస హిల్స్ పరిసర ప్రాంతాలు భక్తి పారవశ్యాన్ని సంతరించుకున్నాయి. రాత్రి 9గంటలకు అమ్మవార్లు వన ప్రవేశం చేయడంతో పూజా కార్యక్రమాలు ముగుస్తాయని పూజారి చంద్రకుమార్ తెలిపారు.

## కుమ్మరి పెల్లి శివారులో మొరం తవ్వుతున్న జెసిబికి 20వేలు జరిమానా..

**జగిత్యాల జిల్లా మైనింగ్ ఏడి జైసింగ్,రాయికల్ తాహసిల్దార్ నాగార్జున**



**రాయికల్,జనవరి29(సూర్యరేఖ)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కుమ్మరిపల్లి గ్రామ శివారులో అనుమతులు లేకుండా జెసిబి ద్వారా మొరం తవ్వకాలు చేస్తున్నారు.జగిత్యాల మైనింగ్ శాఖ ఏడి జైసింగ్ తనిఖీలు నిర్వహించి జెసిబికి రూ.20 వేల జరిమానా విధించినట్టు తాహసిల్దార్ నాగార్జున తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నిబంధనలు అతిక్రమించి మొరము మట్టి తవ్వకాలు చేసే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇదిలా ఉండగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లకు ఉచితంగా ఇసుక ఇస్తుందని కలెక్టర్ సత్యప్రసాద్ తెలిపిన రాయికల్ తాహసిల్దార్ నాగార్జున ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇవ్వడం లేదని, పలువురు లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్,రాయికల్ తహసిల్దార్ ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక, మొరము ఉచితంగా ఇవ్వాలని ఆదేశలు ఇవ్వాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

## రాయికల్ మండలానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేయండి..

**విద్యావేత్త గుర్రాల సాయికృష్ణ**



**జగిత్యాల,జనవరి29 (సూర్యరేఖ)** జగిత్యాల జిల్లా రాయికల్ చరిత్ర తిరగ రాసే విధంగా ఈ ఎలక్షన్ లు జరుగుతాయి.స్థానికంగా ఉండి ప్రజల సమస్య పైన పట్టు ఉన్న నాయకులను గెలిపించుకుందాం అని విద్యావేత్త గుర్రాల సాయి కృష్ణ అన్నారు.గతంలో మనకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వస్తె దాన్ని మనం పోగొట్టుకున్నాం..ఫైర్ స్టేషన్ గురించి చాలా అడగడం జరిగింది.అయిన పట్టించుకున్న పాపాన పోలేరు.స్థానికంగా కుక్కల బెడద తీవ్రంగా ఉందని ఫిర్యాదులు చేసిన కనీసం చెల్లించిన పాపన పోలేదు.ఇప్పుడు మన చేతిలో ఓటు అనే ఆయుధం ఉంది. రూ.500లకు,బీరు బిర్యానికి ఓటు అమ్ముడు పోకుండా రాయికల్ అభివృద్ధికి పాటు పడే వారిని వార్డుల వారిగా గెలిపించు కుందామని సాయికృష్ణ అన్నారు.అలాంటి వారిని ఎన్నుకుంటే రాయికల్ అభివృద్ధిలో మనం భాగస్వామ్యం కావాలి, నాకెందుకు అనుకుంటే అభివృద్ధి కుంటు పడుతుంది.రాయికల్ పంచాయతీ నుండి మున్సిపాలి టీ కావడం గర్వ కారణం కానీ,దాని వల్ల లాభం జరిగింది.రాష్ట్రవ్యాప్తంగా 300 గురుకుల పాఠశాలలు ప్రకటిస్తే,ఒక్కటి కూడా రాయికల్ పరిసర ప్రాంతాలకు రాలే..అల్లిపూర్ కు వచ్చిందన్నారు. రాయికల్ లో ఒక ప్రభుత్వ విద్యా సంస్థ వస్తె రాబోయే తరాలకు మంచి భవిష్యత్తు ఉంటుంది. ఇప్పుడు ముఖ్యమంత్రి ప్రకటించిన 200 కోట్లతో నిర్మించ బోయే ఇంటిగ్రేటెడ్ స్కూల్ నియోజక వర్గానికి ఒకటి,మరి దాన్ని సాధించుకుంటే మన రాయికల్ అభివృద్ధి చెందుతుంది.కావున ఇలాంటి అభివృద్ధి పాటు పడే విధంగా మా ఓటు అనే ఆయుధాన్ని ఉపయోగించుకుందాం.?మన పట్టణ విద్యార్థులు జగిత్యాల,కరీంనగర్ హైదరాబాద్ పోయి చదువుకుంటున్నారు. కనీసం ఇప్పటికైనా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను రాయికల్ మండలానికి తెచ్చే విధంగా పోరాటం చేసే నాయకులకు మన ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

**– మహబూబ్ నగర్ టూ టౌన్ పోలీస్**

**మహబూబ్నగర్ :** మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతలకు ఎలాంటి భంగం కలగకుండా ముందస్తు చర్యలలో భాగంగా మహబూబ్నగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించినట్లు టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ యజాజుద్దీన్ తెలిపారు. టూ టౌన్ పోలీస్ స్టేషన్కు రౌడీషీటర్లను పిలిపించి, ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ యజాజుద్దీన్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో రౌడీషీటర్లు గానీ, ఇతర వ్యక్తులు గానీ శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడితే వారి మీద కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే ప్రజల ప్రశాంతతకు విఘాతం కలిగించే ఎవరికైనా ఇదే విధమైన చట్టపరమైన చర్యలు అమలు చేయబడతాయని తెలిపారు. ముందస్తు భద్రతా చర్యలలో భాగంగా సంబంధిత రౌడీషీటర్ల నుంచి ప్రతి ఒక్కరి వద్ద నుంచి రూ.1,00,000 (లక్ష రూపాయలు) విలువైన బాండ్ను సంబంధిత అధికారుల ఎదుట బంధపత్రంగా తీసుకోవడం జరిగిందని ఇన్స్పెక్టర్ యజాజుద్దీన్ వెల్లడించారు. మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు శాంతియుతంగా, సజావుగా నిర్వహించడమే పోలీసు శాఖ లక్ష్యమని, అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని టూ టౌన్ ఇన్స్పెక్టర్ యజాజుద్దీన్ ప్రజలను కోరారు..

## కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం అంటే..

**తెలంగాణ ప్రజలకు ఇవ్వటమే..!**

**ఖబర్దార్ కాంగ్రెస్.. రేవంత్ రెడ్డి.**

**ఓయూ సీఎం రేవంత్ దిష్టి బొమ్మను దహనం చేసిన బీఆర్ఎస్వీ**

**హైదరాబాద్ :** బీఆర్ఎస్వీ కార్యకర్తలు గురువారం నాడు ఓయూ లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు సిట్ నోటీసులు ఇవ్వడంపై మండిపడ్డారు. తెలంగాణ కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయని వ్యక్తి కేసీఆర్. అలాంటి వ్యక్తిని మీ రాజకీయ లబ్ధి కోసం, చిల్లర ప్రయోజనాల కోసం ఆయన వ్యక్తిత్వాన్ని ఆయన స్థాయిని పలుచన చేస్తాం అంటే మీ తరం కాదు.. ఆయన పేరు, ఆయన కీర్తి, ఆయన చేసిన అభివృద్ధి తెలంగాణ ప్రజల గుండెల్లో చెరగని ముద్రలా ఉంటదని అన్నారు.

## నోటీసులతో కేసీఆర్ చరిత్రను చెరిపేయలేరు..

**గున్నాల రంగారెడ్డి**



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి29 (సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించి, 10 సంత్సరాలు ముఖ్యమంత్రిగా కొనసాగిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని కార్వాన్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గున్నాల రంగారెడ్డి తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా గున్నాల రంగారెడ్డి మాట్లాడుతూ. ప్రస్తుతం గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న భారతీయ రాజకీయ నాయకుడని,దాదాపు పది సంవత్సరాలు సేవలందించిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులు అప్రజాస్వామికం అని,కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఈ చర్యలు తీసుకుంటోందని ఆరోపించారు.కేసీఆర్ తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడని,నోటీసులతో చరిత్రను చెరిపేయలేరని గున్నాల రంగారెడ్డి అన్నారు.ఇది కక్ష సాధింపు రాజకీయమని విచారణ కాదని,ప్రతీకార చర్య అని ఆయన ఆరోపించారు న్యాయం కాదని, రాజకీయ దురుద్దేశమని గున్నాల రంగారెడ్డి అభివర్ణించారు.ఈ తరహా చర్యల ద్వారా ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించాలన్న కాంగ్రెస్ ప్రయత్నాలు ఫలించవన్నారు.

## 12 సంవత్సరాల తర్వాత సొంత గూటికి రానున్న సాయన్న..



**ఉమ్మడి ఆదిలాబాద్,జనవరి29 (సూర్యరేఖ) :** నిర్మల్ జిల్లా నర్సాపూర్ మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన సాయన్న విజిట్ విజ పై అక్కడే పని చేసుకుంటూ సంపాదించవచ్చున్న ఆశతో బతుకు దెరువు కోసం సౌదీ అరేబియాకు వెళ్లి ఓ కంపెనీలో పని చేస్తూ సరైన పని లేకపోవడం వల్ల కొన్ని రోజులకు ఆ కంపెనీ నుండి బయటకు వెళ్లిపోయి ఎక్కడ పడితే అక్కడ రోజువారి కూలీగా పని చేసుకుంటూ ఉండేవాడు. అతడు తిరిగి సొంత దేశానికి రావడానికి అతని వద్ద పాస్పోర్టు లేక మొదటి కఫీల్ అతని పాస్పోర్టు తీసుకొని దగ్గర పెట్టుకున్నాడు.అతని వద్ద సరైన పత్రాలు పాస్పోర్ట్ లేకపోవడంతో ఎనిమిది సంవత్సరాలుగా అక్కడే పని చేస్తూ ఉండిపోయాడు.ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి రాష్ట్ర కన్వీనర్ చందా సుదర్శన్ సలహా సూచనల మేరకు తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి సీనియర్ కార్మికులైన సంతపురి పున్నం కుమార్ సాకలి సాయన్నను చేరదీసి రెండు నెలలు అతని భోజనం పెడుతూ తన రూమ్ లో ఉంచుకున్నాడు.తర్వాత పుణ్యం కుమార్ సాయన్నకు ఇండియాకు తిరిగి వెళ్లడానికి సంబంధించిన పత్రాలు అన్నింటిని పూర్తి చేయించి ఇవ్వడంతో సాకలి సాయన్న 12 సంవత్సరాల తర్వాత తిరిగి సొంత గూటికి చేరుకోనున్నారు.ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి అధ్యక్షుడు కాలేడ భూమయ్య, సౌదీ అరేబియా శాఖ అధ్యక్షుడు ఉప్పు సురేష్,జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య లక్ష్మణ్,మండల కోశాధికారి సంతపురి రమేష్,పున్నం కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు.

## రాయికల్ లక్ష్మీవెంకటేశ్వర స్వామికి నిలువెత్తు తులాభారం సమర్పించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**జగిత్యాల జిల్లా,జనవరి29(సూర్యరేఖ)** నిలువెత్తు తులాభారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సమర్పించారు. జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో లక్ష్మివెంకటేశ్వరస్వామి ఆలయంలో లక్ష్మివెంకటేశ్వర స్వామిని ఎమ్మెల్యే దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.జగిత్యాల ఎమ్మెల్యేగా డాక్టర్ సంజయ్ కుమార్ 2023లో గెలుపొందాలని లక్ష్మి వెంకటేశ్వర స్వామిని మొక్కుకోగా నిలువెత్తు బెల్లం జోకి తులాభారం సమర్పించి మొక్కుతీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో రాయికల్ మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు పిప్పోజీ మహేందర్ బాబు, సునీత,అనసూయ మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు,వైస్ చైర్మన్ మాజీ గాంద్ర రమాదేవి, భూపతిపూర్ మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, బోర్నపల్లి కోల శ్రీనివాస్,యువజన నాయకుడు మోర రామ్మూర్తి,ఆలయ అర్చకులు తిరునగిరి వేణుగోపాల్,పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త రవీందర్ రావు, మండల నాయకులు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తండాలను అభివృద్ధి చేసిన ఘనత కెసిఆర్ కే దక్కుతుంది..

**ఎమ్మెల్యే చామకుర మల్లారెడ్డి**

**మేడ్చల్,జనవరి29(సూర్యరేఖ)**ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని రాజ బొల్లారం, రాజ బొల్లారం తాండలో గురువారం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి అయిన కూడా అక్కడి సమస్యలు ఎక్కడే ఉన్నాయని తీవ్ర విమర్శలు చేశారు.తాండలను గ్రామ పంచాయితీలుగా చేసిన ఘనత మాజీ సిఎం కెసిఆర్ కే దక్కుతుందన్నారు.బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజారితో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకట్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు చామకూర మహేందర్ రెడ్డి,మేడ్చల్ జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ భాస్కర్ యాదవ్,మేడ్చల్ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు దయానంద్ యాదవ్,ప్రధాన కార్యదర్శి సుదర్శన్,రాజమల్లారెడ్డి,మద్దుల శ్రీనివాస్ రెడ్డి,సురేష్ రెడ్డి,అకిటి నవీన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ ను కలసిన వేముల మల్లేశ్



**రాజేంద్రనగర్,జనవరి29 (సూర్యరేఖ)** నగరానికి వచ్చిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్,ను బీజేపీ రాజేంద్రనగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు వేమల మల్లేశ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. న్యూఢిల్లీ నుంచి వచ్చిన ఆయన గచ్చిబౌళిలోని అచ్చంపేట్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు నివాసానికి రాగా అక్కడ వేముల మల్లేశ్ ఆయనను కలసి సన్మానించారు.ఈ సందర్భంగా పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని బండి సంజయ్ సూచించినట్లు వేముల మల్లేశ్ తెలిపారు.కేంద్ర మంత్రి బండి సంజయ్,ను కలసిన వారిలో యువమోర్చా నాయకులు మాగని శివ,వేముల శశిధర్,లు ఉన్నారు.

## వ్యవసాయ శాస్త్రంలో డాక్టరేట్ పొందిన రాజేంద్రనగర్ మండల వాసి గుండాల ప్రణయ్ కుమార్



**రాజేంద్రనగర్,జనవరి29(సూర్యరేఖ)** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ బస్తీకి చెందిన గుండాల ప్రణయ్ కుమార్ వ్యవసాయ శాస్త్రంలో ఉన్నత విధ్యను అభ్యసించి పీహెచ్ డీ పూర్తి చేశారు. రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం లో బీఎస్సీ అగ్రికల్చర్,ఎంఎస్సీ అగ్రికల్చ ర్ పూర్తి చేసిన ఆయన చత్తీస్ ఘడ్,రాయ్ పూర్ లోని ఇందిరా గాంధీ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్ డి పూర్తి చేసి పట్టాను అందుకున్నారు.వృక్ష ప్రజనన విభాగంలో ఆయన పీహెచ్ డీ పట్టా పొందారు.వరి లో దిగుబడి,పోషక లక్షణాల కోసం జన్యు అను స్థాయి లక్షణ నిర్ధారణ,పరిమాణాత్మక లక్షణాలను నియంత్రించే జన్యుస్థానాలపై పరిశోధన చేసి అధిక దిగుబడి, అధిక పోషక విలువలు కలిగిన నూతన వంగడాల రూపకల్పనలో శాస్త్రీయపరమైన పరిశోధనలు చేసి విశిష్ట గుర్తింపు పొందారు.

**-పలువురి అభినందనలు :**

రాజేంద్రనగర్ లో సాదారణ కుటుంబంలో జన్మించిన గుండాల ప్రణయ్ కుమార్ ఉన్నత విధ్యను అభ్యసించి పీహెచ్ డీ పట్టాను అందుకోవడంతో కుటుంబ సభ్యులు,బందువులు,బస్తీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు. డాక్టర్ గుండాల ప్రణయ్ కుమార్ ను అభినందనలతో ముంచెత్తారు.

## బూచోడు కథకు బహుమతి అందుకున్న డాక్టర్ వేము వందనం..



**రాజేంద్రనగర్,జనవరి29(సూర్యరేఖ)** వంశీకథల సంకలనాన్ని సాహితీ కిరణం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పూర్వ సలహాదారు డాక్టర్ కేవీ రామణాచారి ఆవిష్కరించారు.గురువారం రమణాచారి కార్యాలయంలో 2025వంశీకథల సంకలనాన్ని సాహితీ కిరణం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ కథల పోటీలో రచయిత,నటుడు,దర్శకులు డాక్టర్ వేము వందనం రచించిన,బూచోడు కథకు రూ.వెయ్యి నగదు బహుమతి అందుకున్నారు.ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు,సంపాదకులు,ససాహితీ కిరణం పొత్తూరి సుబ్బారావు,ప్రముఖ సాహితీ వేత్త విశిష్ట అతిథి సుధామ,శిరోమణి డాక్టర్ వంశీ రామరాజు,డాక్టర్ బూరుగు వ్యాస కృష్ణ,పొత్తూరి విజయలక్ష్మి హస్తాలతో స్వీకరించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ..30 కథల పైగా రాయడం జరిగిందని ఉభయ తెలుగు రాష్ట్రాల్లో బూచోడు యదార్థ కథకు ఉత్తమ పురస్కారం అందుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.కథల పోటీలు నిర్వహించిన సాహితీ కిరణం యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రైవేట్ టీచర్ల బతుకుకు భరోసా లేదా..!

**కష్టాలు ఎదుర్కొంటున్న ప్రైవేట్ టీచర్లు..**

**కనీసం యూనియన్లు కూడా లేక తన బాధ ఎవరితో చెప్పుకోవాలని ఆవేదన..**

**పీజీలు,డిగ్రీలుచేసి రూ.6వేలు, 8వేలకు పాఠశాలలో ఉపాధ్యాయులుగా బతుకు బండి నెట్టుతున్న ప్రైవేట్ ఉపాధ్యాయులు..**




**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి29 (సూర్యరేఖ)** ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా, ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న ప్రైవేట్ ఉపాధ్యాయుల జీవితం ములిగే నక్కపై ములక్కాయ పడ్డట్టు ఉందని కొంతమంది ప్రైవేట్ ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలుగు ముక్కలు ఇంగ్లీష్ మాట్లాడితే చాలు కేరళ టీచర్లకు డీఎడ్,బిఎడ్ అవసరం లేకుండానే టెన్త్ ఫెయిల్ అయిన పర్వాలేదు.15 నుండి20 వేల వరకు జీతాలు,ఫుడ్ అకామిడేషన్ ఇస్తూ వసతులు కల్పిస్తున్నారు. స్థానికంగా చదువుకున్న అభ్యర్థులు హెచ్ పిటి,టీపిటీ,బిఎడ్,డీఎడ్,లు చేసి ప్రభుత్వ ఉపాధ్యాయ కొలువులు రాక ప్రైవేట్ పాఠశాలలో బతుకు బండి సాగిస్తున్న ఉపాధ్యాయులు ఎందరో ఉన్నారు.వారి బాధలు చెప్పుకోలేనివి చెబుదామంటే కూలీలకు అయినా ఒక సంఘం ఉంటుంది.కానీ ప్రైవేట్ ఉపాధ్యాయులకు మాత్రం ఇప్పటివరకు ఎలాంటి సంఘం లేదు అని కొంత మంది ప్రైవేట్ ఉపాధ్యాయులు బాధతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సంఘాలను ఏర్పాటు చేయడానికి ప్రైవేట్ పాఠశాలల యజమానులు ఒప్పుకోవడం లేదని,విద్య బోధించడానికి పాఠశాలలో చేరేటప్పుడు కొంతమంది ప్రైవేట్ పాఠశాల యజమానులు ఆ అభ్యర్థి యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్లను దగ్గర ఉంచుకొని సరైన సమయానికి జీతం ఇవ్వక ఎక్కువ జీతం అడిగితే ఏదో ఒక కారణంతో ఉద్యోగంలో నుండి తీసివేయడం,కొన్ని పాఠశాలలో అర్హత లేని కేరళ ఉపాధ్యాయులతో బోధన చేయిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇప్పటికీ కూరగాయలు కొని ఇంటి అద్దె చెల్లించలేని పరిస్థితిలో ప్రవేట్ ఉపాధ్యాయుల పరిస్థితి కొనసాగుతుంది.ఎన్ని సంవత్సరాలు పనిచేసిన వారి జీతం 20,000 దాటడం లేదు అన్న ఆరోపణాలు వినిపిస్తున్నాయి. కొన్ని పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా 8 గంటలకే పాఠశాలను ప్రారంభించి సాయంత్రం 5:00 గంటల వరకు పాఠశాలలను నడిపిస్తుంటే మరికొన్ని పాఠశాలలు టీచర్లకు విద్యార్థుల అడ్మిషన్లతో లింకులు పెట్టి వారి ఫీజులు కట్టినప్పుడే జీతం ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉంది.మరికొన్ని పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెలవు రోజులలో పాఠశాలలను నడిపిస్తూ సమ్మర్ ఒక పూట బడిలో కాన్వేసింగ్ చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇదిలా ఉండగా కొన్ని పాఠశాలలలో విద్యార్థులకు సరైన వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటుంటే యజమానులు మాత్రం విద్యార్థుల తల్లిదండ్రులను బురిడీ కొట్టించి లక్షలకు లక్షలు ఫీజులు వసూలు చేస్తూ అక్రమంగా సంపాదిస్తున్నట్లు తెలుస్తుంది.ఈ కాలంలో ప్రైవేటు ఉపాధ్యాయుడు యజమానుల ఒత్తిడి,పేరెంట్స్ ఒత్తిడి,పిల్లలు చదవలేని స్థితిలో అన్ని ఒత్తిడిలను తట్టుకుంటూ తన బతుకు బండిని ముందుకు సాగిస్తూ పూటకడుపుతున్నట్లు కొంతమంది ప్రైవేట్ ఉపాధ్యాయులు తమ బాధను వెలిబుచ్చుకుంటున్నారు.ఇన్ని బాధలను దిగమింగుతూ 10 నుండి 15 సంవత్సరాలు పాఠశాలలో విద్యా బోధించిన ఉపాధ్యాయుడికి తప్పకుండా బీపీ,షుగర్,కిడ్నీలపై ఎఫెక్ట్ ఉంటుందని అనుభవాజ్ఞులైన ఉపాధ్యాయులు తమ అనుభవంతో సూచనలు ఇస్తున్నారు.

# బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి





**బీజేపీ నుంచి బీఆర్ఎస్ లోకి భారీగా చేరికలు..**

**మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి**

**శంషాబాద్,జనవరి29(సూర్యరేఖ)** బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ మంత్రి పి.సబితాఇంద్రారెడ్డి,రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి,లు అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని శంషాబాద్ మండలం ముచ్చింతల్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు భారీ ఎత్తున మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్,ల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ మేరకు పార్టీలో చేరిన వారికి పార్టీ ఖండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రజలు బీఆర్ఎస్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. అందుకే బీఆర్ఎస్ పార్టీలో చేరికలు భారీగా పెరిగిపోయాయన్నారు. రాబోయే రోజుల్లో పార్టీలో మరిన్ని చేరికలు జరగనున్నాయని వివరించారు. ప్రజలు కాంగ్రెస్ బీజేపీలతో విసిగిపోయారని మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ తో క్రీడాకారుల్లో నూతన ఉత్సాహం







**శంషాబాద్ మున్సిపల్ ఇన్ఫాంట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా సీఎం కప్ ప్రారంభం..**

**పాల్గొన్న ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్**

**రాజేంద్రనగర్,జనవరి29(సూర్యరేఖ) :** సీఎం కప్ కార్యక్రమాన్ని క్రీడాకారులు సద్వినియోగించుకొని క్రీడల్లో రాణించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో శంషాబాద్ మున్సిపల్ ఇన్ఫాంట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్ లో క్రీడా ఉత్తేజిత కార్యక్రమాలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ. క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ,రంగారెడ్డి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్ కప్ - 2025-26 లో భాగంగా శంషాబాద్ మున్సిపల్ ఇన్ఫాంట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్లో క్రీడాపోటీలు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. గ్రామీణ స్థాయి నుంచి ప్రపంచ స్థాయి విజేతల వరకు ఫ్రం రూరల్ టూ గ్లోబల్ -క్రాఫ్టిక్ చాంపియన్స్ అనే నినాదంతో జరుగుతున్నాయన్నారు.యువత క్రీడల్లో రాణించి రాష్ట్రానికి,దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు క్రీడాకారులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీనివాస్ యాదవ్ కుటుంబానికి మంత్రి వివేక్ పరామర్శ..



**చెన్నూర్,జనవరి29(సూర్యరేఖ)** భీమారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్ బుధవారం ప్రమాదవశాత్తు మరణించిన సంగతి తెలిసిందే. మేడారం జంపన్న వాగులో మునిగి మృతి చెందిన కొమ్ము శ్రీనివాస్ యాదవ్ కుటుంబాన్ని మంత్రి వివేక్ వెంకటస్వామి పరామర్శించారు. గురువారం వారి స్వగృహానికి వెళ్లిన మంత్రి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.బాధిత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని ఈ సందర్భంగా మంత్రి వివేక్ హామీ ఇచ్చారు.

## మేడారం గద్దేల వద్ద కెసిఆర్,బాల్క సుమన్,లకు అభిమాన ప్రదర్శన..




**చెన్నూర్,జనవరి29(సూర్యరేఖ)** మేడారం సమ్మక్కసారక్క జాతర సందర్భంగా గురువారం శ్రీసమ్మక్క అమ్మవారు గద్దెకు వచ్చిన శుభసందర్భంలో అమ్మవారి గద్దేల వద్ద బీఆర్ఎస్ నేత డాక్టర్ బాల్క సుమన్‌పై వారి అభిమానులు తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా బాల్క సుమన్ టీమ్‌కు చెందిన సోషల్ మీడియా వారియర్ చకినారపు అజయ్ కుమార్ ప్రత్యేక ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ, 2028లో తెలంగాణ రాష్ట్రానికి మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని,అలాగే చెన్నూర్ నియోజకవర్గానికి 2028లో మళ్లీ డాక్టర్ బాల్క సుమన్ ఎమ్మెల్యేగా గెలవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రం అభివృద్ధి బాటలో మరింత ముందుకు సాగాలని,బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలని ఈ సందర్భంగా వారు ప్రార్థించారు.

## బెల్లంపల్లి,లో నామినేషన్ల జోరు..

**రెండో రోజే 87నామినేషన్లు దాఖలు..**




**బెల్లంపల్లి,జనవరి 29(సూర్యరేఖ)**బెల్లంపల్లి మున్సిపాలిటీలో జరుగుతున్న రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల స్వీకరణ రెండో రోజు ఊపందుకుంది. గురువారం ఒక్క రోజే మొత్తం 87 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారి సంపత్ రెడ్డి తెలిపారు. పార్టీల వారీగా చూస్తే కాంగ్రెస్ పార్టీ నుంచి అత్యధికంగా 47 నామినేషన్లు దాఖలవ్వగా, బీఆర్ఎస్ పార్టీ నుంచి 17,బీజేపీ నుంచి 12 నామినేషన్లు వచ్చాయి.అదేవిధంగా సీపీఐ 2, ఏఐఎంఐఎం 1,రికగ్నైజ్డ్ పార్టీల నుంచి 2, ఇండిపెండెంట్ అభ్యర్థులు 6నామినేషన్లు సమర్పించినట్లు ఎన్నికల అధికారులు వివరించారు.నామినేషన్ కేంద్రాల వద్ద అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తల సందడి కనిపించగా, ఎన్నికల వాతావరణం రోజు రోజుకీ వేడెక్కుతోందని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి.

## రాయికల్ ఐదో వార్డు నుండి జనసేన అభ్యర్థిగా కాసావేణి హేమలత..




**రాయికల్,జనవరి29(సూర్యరేఖ)** జగిత్యాల నియోజకవర్గం రాయికల్ మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి జనసేనపార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు తెలంగాణా రాష్ట్ర అదినాయకత్వ సూచన మేరకు మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా జగిత్యాల ఇంచార్జి బెక్కశీ జనార్ధన్ ఆధ్వర్యంలో రాయికల్ మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ గా 5వార్డు నుండి కౌన్సిలర్ అభ్యర్థిగా కాసవేణి హేమలత నామినేషన్ వేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణం కోర్డినేటర్ బొల్లి రాము,రాయికల్ కోఆర్డినేటర్,లు బత్తిని బాబు,బెక్కశీ ప్రవీణ్,జై.పాల్ రెడ్డి, తోకల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు



## వారణాసిలో వెలిసిన భారీ హోర్డింగ్స్.. మహేష్ బాబు సినిమాకి సంబంధించినవేనా?

సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా, హాలీవుడ్ స్టార్ ప్రియాంకా చోప్రా జోనస్, మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రల్లో నటిస్తున్న భారీ పాన్ వరల్డ్ సినిమా 'వారణాసి' పై అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. గ్లోబల్ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ ప్రాజెక్ట్ ఇప్పటికే ఇండియన్ సినిమాల స్థాయిని కొత్త ఎత్తులకు తీసుకెళ్లబోతోందనే అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులు ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాను 2027 వేసవిలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ ముందుగానే ప్రకటించారు. అయితే ఖచ్చితమైన విడుదల తేదీపై మాత్రం ఇప్పటివరకు అధికారిక ప్రకటన రాలేదు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో తరచుగా పలు ఊహాగానాలు, అనధికారిక తేదీలు చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా అలాంటి ఊహలకు మరింత ఊపొచ్చేలా ఒక కొత్త తేదీ ప్రచారంలోకి వచ్చింది. సినీ వర్గాల్లో వినిపిస్తున్న తాజా సమాచారం ప్రకారం, 'వారణాసి' సినిమాను 2027 ఏప్రిల్ 7న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారనే ప్రచారం మొదలైంది. ఈ తేదీకి సంబంధించిన చర్చలు ఒక్కసారిగా సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. రాజమౌళిమహేష్ బాబు కలయిక ఎన్నో ఏళ్లుగా అభిమానుల కలగా ఉన్న సంగతి తెలిసిందే. ఆ కల ఇప్పుడు పాన్ వరల్డ్ స్థాయిలో సాకారం అవుతుండటంతో, ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ప్రతి చిన్న అప్‌డేట్ కూడా హాట్ టాపిక్‌గా మారుతోంది. ఈ తేదీ చర్చకు మరింత ఆసక్తిని జోడించిన విషయం ఏమిటంటే, వారణాసి నగరంలో కనిపించిన కొన్ని హోర్డింగ్ విజువల్స్. ప్రపంచవ్యాప్తంగా పవిత్ర నగరంగా పేరొందిన వారణాసి నుంచే, అదే పేరుతో తెరకెక్కుతున్న సినిమా విడుదల తేదీ బయటకు వచ్చినట్లుగా ప్రచారం జరగడం అభిమానుల్లో ఉత్కంఠను రెట్టింపు చేసింది.



## బిగ్‌బాస్ అమర్‌దీప్ సుమతీ శతకం.. ట్రైలర్ వచ్చేసింది

బిగ్‌బాస్ అమర్‌దీప్, సైలీ జంటగా నటించిన తాజా చిత్రం 'సుమతీ శతకం'. ఈ మూవీకి ఎమ్ఎమ్ నాయుడు దర్శకత్వం వహించరు. కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పణలో సాయి సుధాకర్ నిర్మించారు. ఇటీవలే ఈ మూవీ నుంచి 'నా కుట్టీ కుట్టీ సుమతీ.. నా చిట్టీ చిట్టీ సుమతీ' అంటూ సాగే లవ్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ పాటకు ఆడియన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ట్రైలర్ చూస్తుంటే ఓ మిడిల్ క్లాస్ అబ్బాయి ప్రేమకథగా తెరకెక్కించినట్లు తెలుస్తోంది. స్కూల్ టీచర్‌తో ప్రేమాయణం నడిపించిన యువకుడి స్టోరీలా ట్రైలర్‌లో కనిపిస్తోంది. కాగా.. ఈ సినిమా మైత్రీ మూవీస్ డిస్ట్రిబ్యూటర్స్ సంస్థ ద్వారా ఫిబ్రవరి 6న థియేటర్లలోకి రానుంది. ఈ చిత్రంలో టేస్టీ తేజ, మహేష్ విట్టా, జెడివి ప్రసాద్, మిర్చి కిరణ్ కీలక పాత్రల్లో నటించారు.

## 'పొగరెక్కిన పోటుగాడు కంచె దాటినాడే'



చిరంజీవి నటించిన సూపర్ హిట్ సినిమా 'మన శంకరవరప్రసాద్ గారు'నుంచి తాజాగా వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. మూవీలో చాలా ఫన్నీగా సాగిన ఈ గీతాన్ని చిరంజీవినే పాడటం విశేషం. 'ఆ పెద్దిరెడ్డి వీధి మొదలు పెద్ద వదిన గారు' అంటూ సాగే ఈ పాటకు బాగానే విజిల్స్ పడ్డాయి.

పొగరెక్కిన పోటుగాడు కంచెదాటినాడే అనే చరణం నుంచి చిరు తన గొంతు కలుపుతారు. అందుకే ప్రత్యేకంగా యూట్యూబ్‌లో ఈ సాంగ్‌ను విడుదల చేశారు. దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కించిన ఈ మూవీ సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదలైంది. బాక్సాఫీస్ వద్ద ఇప్పటికే రూ. 350 కోట్లకు పైగానే కలెక్షన్స్ రాబట్టింది. ఇందులో వెంకటేశ్ వెంకీ గౌడగా అతిథి పాత్రలో కనిపించి నవ్వులతో మెప్పించగా నయనతార తనదైన రీతిలో మంచి నటనతో ఆకట్టుకుంది.

## అందరినీ మెప్పించే ప్రేమ కడలి.. రిలీజ్ ఎప్పుడంటే?



టాలీవుడ్ మూవీ ప్రేమ కడలి ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. ఈ సినిమాలో యాక్ట్ చేసిన సుబ్బారెడ్డి, సుజాత, మోహన్ బాబు ప్రధాన పాత్రల్లో నటించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ సినిమా జనవరి 30న థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మూవీ మేకర్స్ ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ నాని పిల్లిబోయిన మాట్లాడుతూ... 'గల్ఫ్‌లో ఉంటూ సినిమా తీయాలనే ప్యాషన్‌తో ఎంతో కష్టపడి తీశాం. ఈ సినిమా తీయడానికి నాకు 2 సంవత్సరాలు పట్టింది.నాకు ఎంతో సపోర్ట్ చేసిన నా భార్య అయినా రాధకి,తన మిత్రులకి ధన్యవాదాలు. ఈ మూవీకి అందరూ సపోర్ట్ చేయాలి. అలాగే ఈ సినిమా కచ్చితంగా అందరికి నచ్చుతుంది' అని అన్నారు. సంగీత దర్శకుడు లలిత్ కిరణ్ మాట్లాడుతూ..'ఈ సినిమాకి మంచి సంగీతం అందించినందుకు చాలా సంతోషంగా ఉంది' అని తెలిపారు. ఈ చిత్రానికి పాటలు అందించినందుకు చాలా ఆనందంగా ఉందని లిరిక్స్ అందించిన జయసూర్య అన్నారు.



## సిగరెట్ తాగుతూ కనిపించిన శ్రుతి హాసన్

వెర్సటైల్ హీరో దుల్కర్ సల్మాన్ 'ఆకాశంలో ఒక తార' సినిమా నుంచి ఈ మధ్య కొత్త హీరోయిన్ సాత్విక వీరవల్లిని ఇంట్రడ్యూజ్ చేశారు మేకర్స్. కాగా తాజాగా శృతి హాసన్ ఇందులో నటిస్తున్నట్లు అఫిషియల్‌గా ప్రకటించారు. ఆమె బర్త్ డే సందర్భంగా ట్రయల్‌బ్లేజర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు .. అంటూ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. కళ్ళకు అద్దాలు పెట్టుకుని ఇంటెన్స్ లుక్‌లో కనిపించడం ఆకట్టుకుంది. పెదవులపై ఉన్న సిగరెట్, దాని నుంచి ఎగిసిపడుతున్న పొగ ఆమె పాత్రకు రఫ్, గ్రిట్టీ టచ్‌ను జోడిస్తోంది. కథలో శ్రుతి హాసన్ పాత్ర కీలక మలుపుగా నిలవనుంది. ఆమె ప్రజెన్స్ పవర్ ఫుల్‌గా ఉండబోతోంది. విలక్షణ కథలతో ఆకట్టుకునే పవన్ సాదినేని ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్, స్వప్న సినిమా సమర్పణలో, ఈ చిత్రాన్ని సందీప్ గున్నం, రమ్య గున్నం నిర్మిస్తున్నారు.

## షూటింగ్ పూర్తి చేసుకున్న 'హ్రీం'




తెలుగు భీజాక్షరాల్లో 'హ్రీం' అనే అక్షరానికి ఎంతో ఉన్నతమైన విలువలతో కూడిన అర్థం ఉంది. 'హ్రీం' అంటే దర్మార్ధ కామ మోక్షాలు కలగలిసిన భీజాక్షరం. ఇదే అక్షరాన్ని టైటిల్‌గా తీసుకుని.. ఇప్పటి వరకు ఎక్కడా చెప్పని ఒక యదార్ధ గాధను ఆధారంగా తీసుకుని ఈ చిత్రాన్ని తెరకెక్కించారు డైరెక్టర్ రావూరి రాజేష్. శివమ్ మీడియా పతాకంపై శివ మల్లాల నిర్మిస్తున్న సినిమాలో నూతన నటీనటులు పవన్ తాత, డాక్టర్ చమిందా వర్మ జంటగా నటించారు. హారర్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ చిత్రం వరంగల్, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో షూటింగ్ పూర్తి చేసుకుంది. శ్రీమతి సుజాత మల్లాల సమర్పిస్తున్న ఈ చిత్రం వరంగల్ దగ్గరలోని పెద్ద పెండ్యాల గ్రామంలో తొలి షెడ్యూల్, హైదరాబాద్ హెచ్‌యంటీ కాలనీలోని ఫారెస్ట్ లొకేషన్స్‌లో సెకండ్ షెడ్యూల్‌ని పూర్తి చేసుకుంది. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన నిర్మాణానంతర కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి.

## ఫిబ్రవరి 6న 'శ్రీ చిదంబరం గారు' విడుదల



శ్రీమతి. చింతా వరలక్ష్మీ సమర్పణలో శ్రీ చక్రాస్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్‌పై చింతా వినీష రెడ్డి, చింతా గోపాల కృష్ణా రెడ్డి నిర్మిస్తున్న చిత్రం 'శ్రీ చిదంబరం గారు'. వంశీ తుమ్మల, సంధ్యా వశిష్ట జంటగా నటించిన ఈ చిత్రం ట్రైలర్‌ను ప్రముఖ దర్శకుడు బచ్చిబాబు సానా విడుదల చేశారు. ఫిబ్రవరి 6న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుండగా.. ఆల్ ది బెస్ట్ చెప్పారు. ట్రైలర్‌ను గమనిస్తే.. మూవీ ఓ ఫీల్‌గుడ్ ఎమోషనల్ లవ్‌స్టోరీలా అనిపిస్తుంది. ఈ కథలో కమర్షియల్ మేసేజ్‌తో పాటు ఓ బ్యూటిఫుల్ మేసేజ్ కూడా ఉన్నట్లు తెలుస్తుంది. ప్రతి సన్నివేశం ఎంతో నేచురల్‌గా ఉంది. నిర్మాత మాట్లాడుతూ.. 'అంతా కొత్తవాళ్లతో తీసిన బ్యూటిఫుల్ సినిమా ఇది. చాలా మెచ్యూర్డ్ అండ్ ఇన్‌స్పిరేషన్ స్టోరీతో రాబోతున్న సినిమా. నేటి సమాజానికి ఎంతో అవసరమైన కథ. చాలా మంది యువత చిన్న చిన్న ప్రాబ్లమ్స్‌కే సూసైడ్ వరకు వెళ్లిపోతున్నారు. అలాంటి వారికి ఎంతో ఇన్‌స్పయిర్ అయ్యే కథ. మీలో లోపం మీకు బలం అవ్వాలి అని చెప్పే కథ ఇది. తప్పకుండా ఈ సినిమా అందర్ని అలరిస్తుందనే నమ్మకం ఉంది' అన్నారు.

## ఆటోబయోగ్రఫీ రాస్తున్న సూపర్ స్టార్ రజినీ



సూపర్ స్టార్ రజనీకాంత్ తన స్వీయ జీవిత చరిత్ర రాస్తున్నట్టు ఆయన కుమార్తె సౌందర్య వెల్లడించారు. రజినీకాంత్ ఆటోబయోగ్రఫీ బుక్ విడుదలయ్యాక వరల్డ్ సెన్సేషన్ అవుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ బుక్‌ను తెలుగు, తమిళం, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో తీసుకురాబోతున్నట్టు సమాచారం. ఈ పుస్తకంలో ఆయన బాల్యం నుంచి మొదలుకుని బస్ కండక్టర్‌గా చేసిన ఉద్యోగం, సినిమాల్లోకి రావడం, తొలి చిత్రాలు, సూపర్‌స్టార్‌గా ఎదగడానికి ఎదురైన కష్టాలు, పోరాటాలు అన్నీ ఉంటాయని సమాచారం. అలాగే ఆయన కుటుంబ జీవితం, భార్య లతా గారు, పిల్లల గురించి, రాజకీయాల్లోకి రావాలని అనుకున్న సందర్భాలు, ఆధ్యాత్మిక జీవితం, గురువులు, రామకృష్ణ మఠం ప్రభావం వంటి విషయాలూ ఇందులో ఉండనున్నాయి. ఈ పుస్తకాన్ని రజనీకాంత్ స్వయంగా రాస్తుండగా, కొంత భాగం ఇంగ్లీష్ రచయిత సహాయంతో సిద్ధం అవుతుందని తెలుస్తోంది. ప్రస్తుతం రచన దశలో ఉన్న ఈ ఆటోబయోగ్రఫీ 2026 చివర్లో లేదా 2027లో విడుదలయ్యే అవకాశం ఉందని అంచనా. కాగా సూపర్ స్టార్ ఆటోబయోగ్రఫీ కోసం ఆయన ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,